నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
గురువారం 11 జనవరి 2024 : పేజీలు 11

# మల్లయ్య కొండను అభివృద్ధికి సహకరిస్తాం

**-ఫారెస్ట్ సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు**



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె కు సమీపంలోని మల్లయ్య కొండను బుధ వారం ఫారెస్ట్ సబ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు మల్లయ్య కొండను సందర్శించి మహా శివునితో బాటు గౌరీ ఆలయం, వీరన్న దేవి లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి అటవీశాఖ ఆధ్వర్యంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మల్లయ్య కొండ అభివృద్ధిలో భాగంగా ఫారెస్ట్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు పార్కులు, వ్యూ పాయింట్లు, పర్యాటకులను ఆహ్లాదకర వాతావరణానికి పిల్లల మిగతా 2లో

# అభివృద్ధి కావాలంటే...
# చంద్రబాబు రావాలి

**- మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** అభివృద్ధి కావాలంటే రానున్న ఎన్నికలలో చంద్రబాబు ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. బుధవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 51వరోజు శివాలయం రోడ్డులోని బాలాజీ క్లాత్ మార్కెట్ నందిని క్లాత్ మార్కెట్ నందు వాణిజ్య సముదాయాల నందు తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, క్లాత్త్ మార్కెట్ అసోషియేషన్ వారు తిరుమలరెడ్డి వైభవ్ రామకృష్ణారెడ్డి యువకుమార్ రాఘవ బ్రహ్మపదస్వామి వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు పాములేటి నరసింహులు యర్రన్న సోమా బాలయ్య తలారి పుల్లయ్య టప్పా మహబూబ్ బాషా, నాయకులు ధనిరెడ్డి శేఖర్ రెడ్డి, నంద్యాల భార్గవరెడ్డి బోనం గురివిరెడ్డి మార్తల గురివిరెడ్డి గోపవరం లక్ష్మణ్ శెట్టిపల్లె భాస్కర్ బద్వేలి రవీంద్రారెడ్డి సాంబశివుడు జక్కా సింగారయ్య చీమల రాజశేఖరరెడ్డి సుబ్బారెడ్డి వద్ది ఓబులేసు నక్కలదిన్నె సుబ్బారెడ్డి బిబాబు వివేకానందకాలని శివ శెట్టిపల్లె భాసకర్రెడ్డి వంగల నారాయణరెడ్డి రాజుపాలెం శివారెడ్డి దస్తగిరి రిటైర్డ్ లెక్చరర్ చౌటపల్లె రమణారెడ్డి చౌటపల్లె కన్నయ్య జిసిపుల్లయ్య నారాయణ సత్యనారాయణ ప్రతాపరెడ్డి భగతిసింగ్ కాలనీ శంకర్ గుండ్లూరు రమణ వద్దిరెడ్డి రామామునిరెడ్డి మార్తల శ్రీనివాసులరెడ్డి ఆవుల జయరామకృష్ణారెడ్డి దేవిరెడ్డి జయరామిరెడ్డి వెంకటయ్య బోనం గురివిరెడ్డి కేశేపల్లి నాగరాజు పల్లేటి రాముడు గూడామల్లి ఈశ్వరరెడ్డి కేశేపల్లి నాగరాజు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.




# అవసరం లేని వస్తువులు
# స్ట్రాంగ్‌రూముల నుంచి తొలగించండి

**-జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లాలోని ఖజానా కార్యాలయాల స్ట్రాంగ్ రూములలో వివిధ ప్రభుత్వ శాఖలు భద్రపరిచిన అవసరం లేని వస్తువులు తొలగించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ట్రెజరీ కార్యాలయాల స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన వస్తువులపై, ఖజానా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ట్రెజరీ కార్యాలయాల సాంగ్ రూములలో భద్రపరిచిన అవసరం లేని వస్తువులను వెంటనే తొలగించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికలసామాగ్రి నిల్వ చేసుకునేందుకు స్థలాభావం ఏర్పడుతుందని ఈ కారణంగా వివిధ శాఖలకు సంబంధించిన వస్తువులను తొలగించేందుకు రాష్ట్రఖజానా శాఖ జిల్లాస్థాయిలో ఒక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్నమయ్య జిల్లాలోని జిల్లా ట్రెజరీ, సబ్ ట్రెజరీలలో శాఖల వారీగా భద్రపరిచిన వస్తువులను తిరిగి తీసుకునేవి, తొలగించవలసినవి, భద్రపరచాల్సినవి అనే మూడు విభాగాలుగా గుర్తించడం జరిగిందని, వీటిని పరిశీలించి ఇందులో అవసరం లేని వస్తువులను తొలగించాలని జాయింట్ కలెక్టర్ ట్రెజరీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి మహబూబ్, ఏటీవో ఖాదరవల్లి, ఎస్ టిఓ గోపాల్, రమేష్, హరీష్ యాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్ - పట్టించుకోని పాలకులు

వివరాలు 2లో






## అధికారులపై జాయింట్ కలెక్టర్ ఆగ్రహం

## రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన సీఎం - చీకట్లో యువత భవిత

వివరాలు 4లో



## ముస్లిం యువకుని చికిత్స కొరకు ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలాజీ నగర్‌లో నివాసం ఉండే అక్బర్ అనే మధ్యతరగతి ముస్లిం యువకునికి రెండు కిడ్నీలు ఫెయిల్యూర్ అయ్యి హైదరాబాద్‌లో గల కార్పొరేట్ హాస్పిటల్‌కి వెళితే లివర్ ట్రాన్స్‌ఫుటేషన్ చేయాలని అందుకు దాదాపు 12 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలియజేయడంతో వెంటనే వారు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని సంప్రదించి విషయం తెలియజేయగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి విజయవాడలోగల సచివాలయమునకు ఫోనుచేసి ఒక వ్యక్తిని అక్కడికి పంపించి వారం లోపలనే ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి తెప్పించి వారికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన వైస్ చైర్మన్లు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పట్టణంలో ఎక్కడ చూసినా వందల కోట్లతో రోడ్ల పనులు పూర్తయిన కార్యక్రమాలు, ఏక్కడే గాని రోడ్ల సమస్య అనేది ఉండకూడదని ప్రతి కౌన్సిల్ మీటింగ్లో ఎమ్మెల్యే, పుర కౌన్సిల్ సభ్యులు తమ దృష్టికి తీసుకువచ్చిన 40 రోజుల్లో పై రోడ్డు పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చిన విషయం విధితమే. ఇప్పుడు రామేశ్వరంలోని 27 వార్డులో సావిటి దగ్గర గల సిసి రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణము జరుగుతున్న పనులను బుధవారం వైస్ చైర్మన్ లు బంగారు రెడ్డి, సి. ఎస్. ఖాజామోహిద్దీన్ పరిశీలించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 11వ ఇన్చార్జి కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి కాంట్రాక్టర్ మదన్ కుమార్ రెడ్డి లు కూడా పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర పోటీలను ప్రారంభించిన రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:**పులివెందుల లోని స్థానిక స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలను ప్రారంభించిన రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి మరియు కౌన్సిలర్ జే సి యస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి ,లక్ష్మి భార్గవి , కో ఆప్షన్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి తో రాణించాలని తెలియచేశారు. దేశం లో ఎక్కడ లేని విధంగా మన ముఖ్య మంత్రి గ్రామీణ ప్రాంత క్రీడా కారులను వెలికి తీయాలని ఉద్దేశ్యం తో ఈ క్రీడలు జరపడం జరుగుతుంది అని తెలియచేశారు.

## సామాజిక బాధ్యతలో రాయచోటి కెనరా బ్యాంకు



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** సమాజ శ్రేయస్సు కోసం మేము కూడా ముందుంటామని రాయచోటి కెనరా బ్యాంకు శాఖ వారు అంటున్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా ప్రతి విద్యార్థి స్వచ్ఛమైన నీటిని త్రాగి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో తమవంతు సేవ నిమిత్తం రాయచోటిలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న రాజు స్కూల్ నిర్వాహకులకు నీటి శుద్ధి పరికరాన్ని బహూకరించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంగా ఉండాలనే అభిలాషతో నీటి శుద్ధి పరికరాన్ని బహుకరించిన కెనరా బ్యాంకు మేనేజర్, సిబ్బందికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సామాజిక బాధ్యతా కార్యక్రమాలు మరెన్నో చేపడుతామని బ్యాంకు సిబ్బంది స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ పవన్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొనారు. కెనరా బ్యాంకు రాయచోటి శాఖ అందజేస్తున్న డిపాజిట్, వివిధ రకాల ఋణాలు, లాకర్ తదీతర సేవలను వినియోగించుకోవలసినదిగా మేనేజర్ పవన్ కోరారు.

## కోడి పందాలపై పోలీసులు మెరుపు దాడి...

**ములకలచెరువు, మేయర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని కాలవపల్లి పంచాయితీ బుద్ధలవారిపల్లి సమీపంలో బుధవారం కోడిపందెం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో



ఎస్సై గాయత్రి తన సిబ్బందితో దాడులు జరిపి 10 మంది కోడిపందెం రాయులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 13100 రూపాయలు నగదు,2 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గాయత్రి తెలిపారు. దాడిలో హెడ్ కానిస్టేబుల్ మనోహర్, సిబ్బంది మహేంద్ర కుమార్, సుబ్బు, వెంకీ, హరి, సిరాజ్, నాగిన్, చిరంజీవి, అమరేష్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలోని రామా నాయక్ తాండ గ్రామపంచాయతీలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేస్తున్న వివిధ సంక్షేమ పథకములు అమలు తీరుపై ప్రజలలో అవగాహన కల్పించుట గాను సంచార వాహనం ద్వారా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ల ద్వారా ఆయుష్మాన్ భారత్, రెవెన్యూ సిబ్బంది ద్వారా పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, వెలుగు సిబ్బంది ద్వారా దీన్ దయాల్ అంత్యోదయ యోజన, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా పీఎం ఆవాస్ యోజన , వంటగ్యాస్ కు సంబంధించి ఉజ్వల పథకం, ఇంటింటికి త్రాగునీరు అందించే జల్ జీవన్ మిషన్ గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చేతివృత్తుల వారికి ఆర్థిక రుణ సహాయం కోసం విశ్వకర్మ పథకం ,అగ్రికల్చర్ ఆఫీసర్ వారిద్వారా పీఎం కిసాన్ మరియు నానో ఎరువులు,డ్రోన్ల ద్వారా తెగులు నివారణ మరియు కలుపు నియంత్రణ మందుల స్ప్రేయింగ్, లీడ్ బ్యాంకుల ద్వారా జీవన్ జ్యోతి బీమా యోజన,సురక్ష బీమా యోజన ,అటల్ పెన్షన్ యోజన మొదలైనవి.ఈ కార్యక్రమం ద్వారా చర్చించి ప్రధానమంత్రి గారి ప్రసంగాన్ని సంచార వాహనం ద్వారా చూపించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎంపీడీవో




శ్రీధర్‌రావు ఈవోపిఆర్ అండ్ ఆర్‌డి జనార్దన్ డిటి గౌరీశంకర్,అన్ని మండల స్థాయి అధికారులు, సర్పంచ్ శిరీష మరియు వార్డు సభ్యులు హాజే నాయక్ పంచాయతీ కార్యదర్శి బాలాజీ మరియు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా మారిన ట్రాఫిక్ - పట్టించుకోని పాలకులు




**వేంపల్లె మేజర్ న్యూస్:** పట్టణంలోనీ పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైందని ఐటిడిపి ఇన్చార్జి గోటూరు నాగభూషణం అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లె పట్టణాభివృద్ధి, రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా నాలుగు రోడ్ల కూడలి వద్ద సర్కిల్ ఏర్పాటుకు ట్రాఫిక్ అంతరాయం కలిగించడం సబబు కాదన్నారు. ప్రస్తుతం సంక్రాంతి పండుగ నైపథ్యంలో నిత్యావసర సరుకులు, కొత్త వస్త్రాలు, వివిధ రకాల కొనుగోళ్ల కోసం ప్రజలు మండల కేంద్రమైన వేంపల్లెకు వస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో నాలుగు రోడ్ల కూడలి వద్ద సర్కిల్ ఏర్పాటుకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందన్నారు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు, కొనుగోలు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. ఇలాంటివి ఏమైనా ఉంటే పండుగ తర్వాత చేపట్టవచ్చు కదా..ప్రజలకు ఇబ్బంది పెట్టే విధంగా వ్యవస్థలు తయారు కావడం దురదృష్టకరమన్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి నాలుగు రోడ్ల కూడలి వద్ద ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు తహసిల్దార్ శ్రీనివాసులు ను కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటప్ప, వేట మల్లికార్జున, మారప్ప, బొజ్జప్ప ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చి మండలంలో ఎస్సీ, ఎస్టీ మానిటరీ సమావేశాలు నిర్వహించాలని కోరారు. మండలంలో దళిత వాడలు, గిరిజన తండాలలో స్మశాన వాటికలు లేవని, అదేవిధంగా పలు గ్రామాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడం తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ మానిటరీ సమావేశాలు నిర్వహించి మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూసి దళిత, గిరిజన ల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తాసిల్దార్ శ్రీనివాసులు వెంటనే స్పందించి త్వరలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ మీటింగ్ నిర్వహించి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మల్లయ్య కొండను అభివృద్ధికి సహకరిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**పార్కులుతో పాటు గెస్ట్ హౌస్ నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సహకారంతో చేపడుతామన్నారు. మల్లయ్య కొండ లో చారిత్రాత్మక అభివృద్ధి చేపట్టిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి కృషిని కొనియాడుతూ భవిష్యత్తులో మల్లయ్య కొండ రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రంగా పర్యాటక కేంద్రంగా ఏర్పడడం ఖాయమన్నారు. ఆయన వెంట ఫారెస్ట్ రేంజర్ మదన్ మోహన్ రెడ్డి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రెడ్డి ప్రసాద్, బీట్ ఆఫీసర్ రామరాజు, మల్లయ్య కొండ ఆలయ కమిటీ చైర్మన్ మల్రెడ్డి, అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున, శేఖర్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కత్తులుతో దాడి చేసి హత్య

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా ఒబులవారిపల్లె మండలం లోని కటికంవారి పల్లి గ్రామంలో భగ్గుమన్న పాత కక్షలు..బగ్గు మన్నాయి అగ్రమానికి చెందిన చెంగయ్య అనే వ్యక్తిని కత్తులుతో దాడిచేసి హత్య చేశారు ఈహత్యకి కారణం పాత కక్షలు కారణంగా కొందరుహత్య చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియరావలసి ఉంది. మృతదేహాన్ని రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఒబులవారిపల్లె పోలీసులు.



## స్మశానానికి దారి లేకుండా ఆక్రమణ దారుణం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం లింగురెడ్డిపల్లి గ్రామస్తులు స్మశానానికి దారి చూపించాలంటూ, ఓబులవారిపల్లి ఎంపీడీవో విజయారావుకు లింగిరెడ్డి పల్లికి చెందిన గ్రామస్తులందరూ బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్మశానానికి పోయే దారిని లింగిరెడ్డి పల్లికి చెందిన కొందరు ఆక్రమించి, అక్రమంగా ముఖద్వారాన్ని నిర్మించి తాళాలు వేశారని వాపోతున్నారు.ఈ పంచాయతీలో వందల ఎకరాల భూములను ఆక్రమించి ఆ భూముల పక్కనే ఉన్న స్మశానానికి వెళ్లేందుకు దారి కూడా లేకుండా చేసి మొత్తం భూమిని ఆక్రమించారని ఆరోపిస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మంగళవారం రాత్రి మృతి చెందారు. టూ టౌన్ పోలీసుల కథనం.. స్థానిక జిల్లా ఆస్పత్రికి చికిత్సకోసం వారం రోజుల క్రితం వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురైయ్యారు. వెంటనే అతన్ని స్థానికులు జిల్లా అస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## సుందరయ్య కాలనీలో ఆరోగ్య సురక్ష

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలో స్థానిక సుందరయ్య కాలనీలోని మండల ప్రాథమిక పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రీనాథ్ తో పాటు కడప నుండి వచ్చిన ప్రభుత్వ వైద్యులు డాక్టర్ల సుమతి, లక్ష్మీ ప్రియ, లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్ పరిశీలించి ప్రజల ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ వైసీపీ నాయకులు వైద్య ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను బేషరతుగా పరిష్కరించాలి

**- మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను బేషరతుగా పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. గత 30 రోజులుగా అంగన్ వాడి వర్కర్లు జీతాలు పెంచమని చేస్తున్న సమ్మెకు బుధవారం మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్ల మీద ఎస్మా ప్రయోగించడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వం వారి డిమాండ్లను స్పందించకపోతే వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో వారిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవడమే కాకుండా సమ్మెలో ఉన్నన్ని రోజులు జీతాలు కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. పాదయాత్రలో ముద్దులతో హగ్గులతో ప్రజలమీద కపటప్రేమని చూపించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నేడు ప్రజలనుకాని ఉద్యోగస్తులను కానీ కలిసే పరిస్థితిలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు తలారిపుల్లయ్య, వద్ది బాలుడు, సోమా బాలయ్య, టప్పా మహబూబ్ బాషా, వెంకట కొండయ్య, నారాయణ రెడ్డి, కాకుమాని ఆనంద్, నాయకులు పాల్గొన్నారు.

## కాల్వల నిర్మాణానికి భూమిపూజ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులోని షావలి అపార్ట్మెంట్ దగ్గర 7 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్రాగునీరు రోడ్లు మురుగునీటి కాలువలతో పాటు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్య వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇటీవలే పట్టణ ప్రజలకు ప్రతిరోజు త్రాగునీరు అందించేందుకు 150 కోట్లతో అమృత పథకం పూర్తి చేశామన్నారు. ఏ వార్డులోనైనా సమస్యలు నెలకొని ఉంటే స్థానిక కౌన్సిలర్ ద్వారా తమ దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరించే ఏర్పాటు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజామొహిద్దీన్, కౌన్సిలర్ లు జిలాని భాష, మన్నెం సత్యం, కమల్ భాష, కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, మున్సిపల్ డిఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రకు విశేష స్పందన

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని మద్దినాయనపల్లిలో బుధవారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి క్రీడాకారుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని,ఎంపీపీ సాయిలీల, సర్పంచ్ కృష్ణమూర్తి, ఎంపీడీవో పోలప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులతో పాటు మారుమూల ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభ గుర్తించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం, ఐక్యత భావం పెంపొందుతుందన్నారు. ఈ సందర్భంగా మండల సచివాలయాల పరిధిలోని పాఠశాలల్లో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, టెన్నిస్, కోకో పోటీలు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు క్రీడల్లో పాల్గొని వారిని ఉత్తేజపరిచారు. ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి బాబు ద్వారానే సాధ్యం : బీటెక్ రవి

**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమము మరియు అభివృద్ధి సమపాలనలో జరగాలంటే చంద్రబాబు ద్వారానే సాధ్యమని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పూల అంగళ్ళ సర్కిల్ నుండి పుల్లారెడ్డి హాస్పిటల్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పులివెందుల లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పులివెందుల ప్రజలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ టీడీపీ నాయకులు బ్రాహ్మణపల్లి వెంకట్రామిరెడ్డి, ఆక్కులగారి విజయ్ కుమార్, నల్ల గారి భాస్కర్ రెడ్డి మా భాష, కాసిం, కొరియర్ ప్రసాద్, నాగరాజు, మరియు కార్యకర్తలు ఆయా మండల ఇంచార్జ్ లు తదితర నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్క నాటాలి : మండల కన్వీనర్, జెడ్పీటీసీ, వేముల ఎంపీపీ

**వేముల మేజర్ న్యూస్:** ప్రతి ఒకరు కనీసం ఒక మొక్క నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండలం ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పేర్కొన్నారు.బుధవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిలుగా వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో వేముల సర్పంచ్ సాకే రామంజనమ్మ,మండల కో ఆప్షన్ మహబూబ్ పిరా (మండి మా పిర) లతో కలిసి మొక్కు లు నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పకుండా మొక్కలు నాటాలని అలాగే వాటిని సంరక్షించాలి అన్నారు.ప్రతి ఒక్కరూ కనీసం బాధ్యతతో ఒక మొక్కనాటి పర్యావరణాన్ని కాపాడాలని వారు సూచించారు, ఈ కార్యక్రమంలో వేముల సర్పంచ్ సాకే రామంజనమ్మ,కో ఆప్షన్ మహబూబ్ పిరా (మండి మా పిర),ప్రిన్సిపల్ రామ సుబ్బయ్య,అధ్యాపకులు శ్రీనివాసులు,సుబ్బారాయుడు,బాలయ్య, రవి,గంగిరెడ్డి,మాజీ సర్పంచ్ రాజన్న,గంగులయ్య(నగప్పా)విద్యార్థులు ఉన్నారు.



## ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభించిన సర్పంచ్

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చింతకుంట గ్రామం నందు ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలను చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఖాదర్ భాషా మండల కో ఆప్షన్ సభ్యులు ప్రారంభించారు. బుధవారం మండల స్థాయి పోటీలను ప్రారంభించిన అనంతరం సర్పంచ్ వీరారెడ్డి ,మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డిలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి తో రాణించాలని క్రీడాకారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వైకాపా నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల బండి ఢీకొని వ్యక్తి మృతి



**రాజుపాళెంమే జర్ న్యూస్:** మండల పరిధిలోని తొండలదిన్నె గ్రామానికి చెందిన గాలిపోతుల రవి రాజు(59) అనే వ్యక్తి బుధవారం ఎద్దుల బండిని ఢీకొని మృతి చెందినట్లు ఏఎస్ఐ సిద్దయ్య తెలిపారు. మృతుడు ,తండ్రి భూషణంతో కలిసి పొలం పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా టంగుటూరు-తొండలదిన్నె గ్రామాల మధ్య ఎద్దుల బండిని తప్పించబోయిరవిరాజుకు కింద పడిపోయారన్నారు తీవ్ర గాయాలు కావడంతో అతని చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మద్యంలో మృతి చెందినట్లు తెలిపారు ఈ సంఘటనపై. మృతుని కుమారుడు గాలిపోతుల రాజకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు

## సిద్ధమూర్తి పల్లెలో ప్రమాదవశాత్తు రైతు మృతి

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని సిద్ధ మూర్తి పల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి పుల్లారెడ్డి (50) అను రైతు తన స్వగ్రామానికి సమీపంలో గల పొలంలో బోరు మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు తల మీద ఇనుప రాడ్డుపడి మృతిచెందారని వారి బంధువులు తెలిపారు. బుధవారం సాయంత్రం జరిగిన ప్రమాదం గురించి సమాచారాన్ని స్థానిక పోలీసులకు తెలియజేయగా సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేసిన కలసపాడు పోలీసులుపోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహం తరలించారు. గ్రామంలో హఠాత్తుగా మృతి చెందిన పుల్లారెడ్డి బంధువులు స్నేహితులు, పలువురు ప్రజలు దుఃఖముకులయ్యారు. గ్రామంలో విషాదశాయలు అలుముకున్నాయి. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## నగరిగుట్ట వాసులు అంబేద్కర్ విగ్రహా ఏర్పాటుకు సంతకాల సేకరణ

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగరిగుట్ట ప్రాంతంలో ఉన్నటువంటి వాసులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ న్యాయ విగ్రహ సంతకాల సేకరణ కార్యక్రమం నాగరిగుట్ట, అంకాలమ్మ పేట సచివాలయం పరిధిలో జరిగింది. కార్యక్రమం లో సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జె. సి. ఎస్ ఇంచార్జిలు చంద్రమౌళి, కిషోర్ కౌన్సిలర్లు కొండల్ రావు, గుల్జార్, రజియా, మల్లి ఖాదర్, నాయకులు నాగరాజు, సంపత్, వీరా, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, గృహసారాదులు,పాల్గొన్నారు.



శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం
ముద్దనూరురోడ్డు, పులివెందుల టౌన్
కడప జిల్లా

**e-Procurement Tender**

**NIT NO.P1/COE/23/223/2023-1 Dt:13.10.2023**

దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కొరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్సైట్ను చూడగలరు.

ఇట్లు
ధర్మకర్త

# దొరసానిపల్లెలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** బిజెపి ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం దొరసాని పల్లె గ్రామంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సామాన్య ప్రజల వద్దకు చేరాలనే ఉద్దేశంతోనే ప్రతి గ్రామంలోనూ ప్రతి వీధిలోనూ ఈ భారత్ వికాస్ సంకల్పయాత్ర కార్యక్రమాలను ప్రధానమంత్రి మోడీ చేపడుతున్నారని వివరించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఏర్పాటు నుంచి తాగునీటి కొళాయిలు, స్వయం ఉపాధి కి ప్రభుత్వ రుణాలు కల్పించే వరకు అన్ని పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ఆయా శాఖ అధికారులు కలిసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, మహిళా మోర్చా రాష్ట్ర కోశాధికారి జయలక్ష్మి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శివ కళ్యాణి, బిజెపి నాయకులు శరత్ బాబు, ఆవులసాల రామచంద్రుడు, ప్రొద్దుటూరు రూరల్ మండలం అధ్యక్షులు కంబగిరి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ వెలుగు శిశు సంక్షేమ శాఖ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాఠకులకు ప్రజలకు అర్థమయ్యే రీతిలో 'సూర్య' క్యాలెండర్

**-సీఐ రామకృష్ణారెడ్డి..**

**కమలాపురం మేజర్ న్యూస్:** 2024 నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కమలాపురం సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై హృషికేశవరెడ్డిలు, సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠకులకు ప్రజలకు అర్థమయ్యే రీతిలో సూర్య క్యాలెండర్ రూపొందించారని అన్నారు, ప్రజలకు అర్థమయ్యే రీతిలో పెద్ద సైజులో చక్కగా డిజైన్ చేశారన్నారు, నేటి దినపత్రిక సూర్య మంచి వార్త కథనాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కమలాపురం సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై హృషికేశవరెడ్డి

# 'సూర్య' క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన పోలు ఓబుల్ రెడ్డి, కూన ఈశ్వర్ రెడ్డి



**కడప మేజర్ న్యూస్:** నూతన సంవత్సరంలో నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ను శ్రీరామ స్వరాజ భజన బృందం అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డి, శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి లు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య క్యాలెండర్ ను పాఠకులకు అర్థమయ్యే రీతిలో చక్కగా డిజైన్ చేశారన్నారు, క్యాలెండర్ ను ఆవిష్కరించి నేటి దినపత్రిక సూర్య సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిఈటి కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సుండుపల్లె మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన సుండుపల్లె గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెల్లూరు ఐటిడిఎ అధికారిణి ఉత్తర్వులు ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు. రిజర్వేషన్ ప్రకారం ఈ వ్యాయామ ఉపాధ్యాయ పోస్ట్ భర్తీకి ఎస్ సి మహిళా దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని బాలుర గిరిజన గురుకుల పాఠశాలల్లో దరఖాస్తులు అందుబాటులో వున్నాయని ఈ నెల 25వతేది సాయంత్రం లోపు సంబంధిత పోస్ట్ కు అర్హత వున్న మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ నెల 29వతేది బాలికల గురుకుల పాఠశాలలో హాజరు కావలెనని పేర్కొన్నారు.

# అధికారులపై జాయింట్ కలెక్టర్ ఆగ్రహం

**సుండుపల్లె మేజార్ న్యూస్:** ఆడుదాం ఆంధ్ర ఆటలను సక్రమంగా నిర్వహించ కపోతే చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న ఆటల,పోటీల స్కోర్ల ఆన్‌లైన్ నమోదును మొబైల్ ఫోన్లలో తనిఖీచేశారు. క్రీడాకారులు, అధికారులు తక్కువ సంఖ్యలో వుండడంతో ఆయన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడుదాం ఆంధ్ర క్రీడలు నిర్వహించక పోతే సెక్రటరీలు, స్కోరర్లు, పిడిలతో పాటు అందరినీ విదులనుంచి తొలగించాల్సి వస్తుందని సూచించారు.



# ఘనంగా నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**మైదుకూరు మేజర్ న్యూస్:** నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక మైదుకూరులోని మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, కుమారుడు మాచనూరు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యం లో సూర్య నేటి దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ ప్రజలవద్దకు నిష్పక్షపాతంగా వాస్తవాలు తెలియజేసేది సూర్య నేటిదినపత్రిక అని అన్నారు. సమస్యలు ప్రచురించడంలో సూర్య నేటి దినపత్రిక ముందుందని ఇలాగే కొనసాగాలని ఆయన కొనియాడారు. అనంతరం సూర్య దినపత్రిక సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచనూరు సుధీర్, పాత్రికేయుడు ఏపీ వెంకట శివ, యునస్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరు చంద్ర, కుమారుడు మాచనూరు పవన్ కళ్యాణ్

# ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి నేటి దినపత్రిక "సూర్య"

**-2024 సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, ఎస్ఐ**

**చెన్నూరు మేజర్ న్యూస్:** ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా నేటి దినపత్రిక సూర్య పనిచేస్తోందని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. చెన్నూరులోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం సూర్య క్యాలెండర్ 2024ను ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తూ ప్రజలకు చేరువ యిందన్నారు. అలాగే ప్రజా సమస్యలపై వార్తలను ప్రచురితం చేస్తూ ప్రజా సమస్యలను అధికారులకు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన పోరాడే దినపత్రిక సూర్య అని కొనియాడారు. ఈ ఆవిష్కరణలో ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,సొసైటీ అధ్యక్షులు అల్లీ శ్రీరామమూర్తి,రైతు సలహా మండలి అధ్యక్షులు యర్రసాని మోహన్ రెడ్డి,సచివాలయ కన్వీనర్ శ్రీనివాస రాజు,ఎంపిటిసి నిరంజన్ రెడ్డి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు

# రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన సీఎం - చీకట్లో యువత భవిత

**-చంద్రబాబు తోనే రైతు రాజ్యం సాధ్యం**

**-పాత వాళ్ళని పోటీకిదింపే దమ్ము జగన్‌కి లేదు**

**-భారీ కాన్వాయ్ భారీగా టిడిపి శ్రేణులతో భవిష్యత్తుకు గ్యారెంటీ**

**-టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి**

**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి అక్రమాల పాలన లో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారని యువత భవిత చీకట్లోకి వెళ్లిందని, రాష్ట్రం ప్రగతి పథంలో నడవడానికి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చేసుకోవలసిన అవసరం ఉందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఓటర్లను కోరారు. రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం కలిబండ పంచాయతీ పరిధిలో బుధవారం ఉదయం భారీ కాన్వాయ్ తో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుతోనే రైతు రాజ్యం సాధ్యమవుతుందన్నారు. జగన్ పాలనలో యువకులే ప్రధాన బాధితులన్నారు. యువత ఉపాధికి రాష్ట్రంలో ఎలాంటి ప్రాజెక్టులు కానీ ఫ్యాక్టరీలు కానీ ఐటీ కంపెనీలు కానీ తీసుకురాలేదన్నారు. తాజాగా వచ్చిన సర్వే ప్రకారం పదేళ్లుగా ఉద్యోగం లేకుండా యువత రాష్ట్రంలో 24% ఉన్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను జగన్ రద్దుచేసి బడుగు బలహీన వర్గాల ప్రజలను అన్యాయం చేశారన్నారు. 175 మందిని మార్చిన వైసిపి ఓటమిని తప్పించలేరని రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. వైకాపా పాలనలో ఒక్క డీఎస్సీ కానీ, పోలీస్ నోటిఫికేషన్లు, ఇవ్వలేదన్నారు. జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి మోసగించి జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా సంవత్సరం సంవత్సరం నూతన సంవత్సరం క్యాలెండర్ ను మాత్రం రిలీజ్ చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వాన్నిదే. ప్రభుత్వం చేస్తున్న చర్యలు పన్నుల బాదుడుతో ప్రజల రక్తాన్ని పీల్చి తిరిగి ప్రజల్ని మోసగించడానికి ఉపన్యాసాలు ఇస్తున్న ఈ జగన్ రెడ్డి మాటలు ప్రజలు నమ్మరు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చర్యలను తప్పు బట్టి అన్న క్యాంటీన్లు మూత వేసి, పండుగ కానుకలను



,పెళ్లి కానుకలను, చంద్రన్న బీమాను, రైతుల సబ్సిడీలను, దళిత, బీసీ పథకాలను పూర్తిగా కట్ చేయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి విద్యుత్ చార్జీ రూపేనా, మద్యమం ధరలపైన పన్నులు, పెట్రోలు ధరలు బాదుడు వల్ల లక్షల రూపాయలు ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు భారాన్ని మోయాల్సిన దుస్థితి రాష్ట్ర ప్రజలకు పట్టింది అన్నారు. ఈ ముఖ్యమంత్రి కి ఒక విజన్ లేకుండా సంపద సృష్టించడం చేతకాక అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చి 20 ఏళ్లు వెనక్కి రాష్ట్రాన్ని నెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అన్నారు. కనుక రానున్న ఎన్నికల్లో ప్రభుత్వాన్ని దించే బాధ్యత రాష్ట్ర ఓటర్లుగా ప్రజలు చూసుకోవాలని కోరారు. వైనాట్ 175 అని అంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ పార్టీ ఎమ్మెల్యేలను మంత్రులు యధావిధిగా మళ్లీ పోటీ చేయించే దమ్ము లేదని రమేష్ కుమార్ రెడ్డి విమర్శించారు. గెలుస్తామన్న నమ్మకం ఉంటే స్థానచలనం మార్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. 175 సీట్లు గెలిచే అంతగా సత్తా ఉంటే ఎవరిని పోటీల్లో నిలబెట్టిన గెలవాలి కదా అభ్యర్థులను ఎందుకు మారుస్తున్నారని ఎద్దేవ చేశారు. వైసీపీ నేతలది మేకపోతు గంభీరమే అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు భారీగా పాల్గొన్నారు





# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిజెపి పాలన

### మాచునూరు సుబ్బరాయుడు బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ – పల్లె పల్లెలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ వర్ధిల్లాలి నరేంద్ర మోడీ పాలన జయహెూ అంటూ పల్లె పల్లెలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న మాచనూర్ సుబ్బరాయుడువికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమం కడప జిల్లా మైదుకూరుఅసెంబ్లీబ్రహ్మంగారి మఠం మండలము సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలోని బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బిజెపి మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో నాగిశెట్టిపల్లి, నంది పల్లె గ్రామాల్లో కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. కోలాట కార్యక్రమాలతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్య క్రమములో కేంద్ర ప్రభుత్వం పార్టీ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం అమలుచేస్తున్న17రకాలపథకాలు గురించి సమావేశంలో వివరించడం జరిగింది గ్రామీణ సడక్ యొజన,గిరిజన విద్యార్థులకు ఉపకార వేతనాలు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ లు ప్రధాన మంత్రి ఆవాస యోజన సురక్షిత మంచి నీటి సరఫరా సరఫరా, పీఎం ముద్ర యోజన, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష యాన్ భారత్, జన ధన యోజన, సురక్ష భీమా యోజన, జీవన జ్యోతి భీమా యోజన ఆటల పెన్షన్ యోజన, స్వనిది యోజన, పీఎం కిసాన్, గరీబ్




కల్యాణ్ యోజన, స్వదేశీ ధరశన పథకము, రైల్వే స్టేషన్ ల ఆధునీకరణ, వందె భారత్ రైళ్లు, నేషనల్ హైవే లు అభివృద్ధి చేయడము ఏక లవ్య పాఠశాలలు ఈ కార్యక్ర మంలుగురించిప్రజలకువివరముగాచెప్పడము జరిగినది.. నానో ఎరువులు పురుగు మందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయు విధానం గురించి చెప్పడము జరిగినది. ప్రజలు అందరికీ ఆయుష మాన్ భారత్ కార్డులు, కాలెండర్‌లు, మన సంకల్పము అభివృద్ధి చెందిన భారత్ పుస్తకాలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై చిత్త శుద్ధి పుస్తకాలు ఇవ్వడం జరిగినది.రాష్ట్ర కార్యదర్శి బాల కృష్ణ యాదవ్ ,రామకృష్ణ, సుధాకర్ ఈశ్వరయ్య బిజెపి అభిమానులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.పెద్దిరెడ్డి చంద్రబాబు రెడ్డి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బ్రహ్మంగారిమఠం కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

### ప్రత్యేక పూజలు నిర్వహించిన పుర ప్రముఖులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నగరగుట్ట నందు బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా నగరిగుట్ట నుండి పూర్వ చరిత్ర కలిగినటువంటి పీర్ల చావడి దేవస్థానం నందు పాడ మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థాన ములను వైయస్సార్ కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో సర్వాంగ సుందరంగా పున ప్రతి ష్టించబడి మూడు రోజులపాటు విశేష పూజలు నిర్వహించి బుధవారం స్వామివారి విగ్రహ ప్రతిష్ట బింబ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట ధ్వజ స్తంభ ప్రతిష్ట శిఖర కలశ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహా పూర్ణాహుతి వంటి కార్యక్రమాలను వేద పండితులతో శాస్త్రవేత్తంగా సాంప్రదాయ బద్ధంగా అత్యంత శోభాయమానంగా నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ మదన్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి కౌన్సిలర్ కిషోర్ మరియు లక్ష్మీ భార్గవి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొనగా కార్యక్రమం నిర్వాహకులు కౌన్సిలర్ లక్ష్మీప్రసన్న గంగిరెడ్డి వీరారెడ్డి దితరులు ప్రత్యేక ఆహ్వానాన్ని పలికి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహి ంచిఆశీర్వచనాలుఅందించారు ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో హాజరైనటువంటి భక్త జనానికి అన్నదాన కార్యక్రమాలు అనంతరం గ్రామో త్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు





# యాదవుల ఆత్మీయ సమ్మేళనం

**కడప మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని వైయస్సార్ ఆడిటోరియంలో యాదవుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం అట్టహాసంగా జరిగినది ఈ యాదవ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథు లుగా డిప్యూటీ సీఎం అంజాద్ భాష కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి నగర మేయర్ సురేష్ బాబు లు హాజరయ్యారు అనంతరం ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మా యాదవులకు పెద్దపీట వేశారని అలాగే మా కులానికి అనేక పదవులు ఇచ్చారని కొనియాడారు అనంతరం పెద్ద ఎత్తున నాయకుల సమక్షంలో కొప్పుల శివ యాదవ్ వైఎస్సార్ పార్టీలో చేరడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు మా పార్టీలో శివ యాదవ్ కు వైయస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి ఇవ్వడం సంతోష దగ్గ విషయమన్నారు.ఈ సందర్భంగా కోప్పుల శివ యాదవ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంఘాలలో పనిచేస్తూమాకులసంఘంఅయినటువంటి యాదవ సంఘం జిల్లా అధ్యక్షులుగా, బీసీ సంఘానికి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసి జిల్లాలోని నలుమూల ప్రజలలో బహుజనులలో ఎంతో ఉన్నతమైన స్థానాన్నిపొందాననితెలియజేయడానికి సంతోషిస్తు న్నాను.నేను ఆపత్కర సమయాలలో ముందు ఉంటానని బడుగు బల హీన వర్గాలు నేతగా సామాజిక ఉద్యమకారుడు గా అనగారిన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి వారి అభ్యున్నతికి తోడ్పడే వ్యక్తిగా ప్రజలతో మరింత మమేకం కావడం కోసం వైఎస్సార్సీపీ పార్టీలో చేరుతున్న. నాకు వైఎస్ఆర్సిపి పార్టీ నందు జిల్లా ప్రధాన కార్య దర్శిగా నాకు పదవి ఇవ్వడం చాలా సంతోషమని ఇకమీదట యుద్ధ భూమిలో వెనుతిరగని సైని కునిగా అహర్నిశలు పార్టీకి కష్టపడి పనిచేసి మన వైసీపీ ప్రభుత్వం మళ్లీ 2024లో వచ్చేవరకు నిరంతరం ప్రజలతో మమేకమై ఇక్కడున్న అతిరథ మహారథులైనటు వంటి వేదిక పైన ఉన్న పెద్దలు మరి మీ అందరి ఆశీస్సులతో జగనన్నను మళ్ళీ సీఎంచేసుకుందాంఅంతవరకునేనుఒక సైనికునిగా పనిచేస్తానని ఈ సభాముఖంగా ప్రతిజ్ఞ చేస్తున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గంగాదేవి నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి అఫ్జల్ ఖాన్ వెంకటసుబ్బమ్మ సురేష్ యాదవ్ గోపాల్ స్వామి కళా యాదవ్ నాయకులు మహిళ నాయకురాలు యాదవులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# టీడీపీ ప్రవేశపెట్టిన పండుగ కానుకలు రద్దు చేయడం దుర్మార్గం

### పేదల ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ద్యేయం



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాపీలేరు పేదలు సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాల కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన పండుగ కానుకలు రద్దు చేయడం దుర్మార్గమని,తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఆయన పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ తాటి మాను కాలనీ తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ–భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు.ఆయనకు మహిళలు, అభిమానులుపూలమాలలు, హారతుల తో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుక, పెళ్లికానుకలు లాంటి తెలుగు దేశం పార్టీ ప్రవే శపెట్టిన పథకాలు రద్దు చేసి ప్రజలమోసం చేసిన జగన్మోహన్ రెడ్డి కు ప్రజల్లో వచ్చి ఓటు అడిగే హక్కు కోల్పో యాడని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వచ్చిన వెంటనే వైసిపి రద్దు చేసిన పథకాలు పునరుద్ధ రిస్తామని అన్నారు. పేదల కడుపు నింపడంకోసం అన్నా క్యాంటీన్ పేరిట 5 రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తామని, పేదలు, కార్మికుల ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన,నాయకులు, కార్యకర్తలు,మహిళా సంఘాలు,నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి



బదిలీపై వెళ్తున్న సీఐ ఎస్ఐలను సన్మానిస్తున్న పోలీసు సిబ్బంది

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ తప్పనిసరిగా ఉంటుందని రాయచోటి డిఎస్పి మహబూబ్ బాషా పేర్కొన్నారు.లక్కిరెడ్డిపల్లి సర్కిల్ నుంచి సిఐ వరప్రసాద్, రామాపురం ఎస్ఐ కొండారెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఎస్సై మల్లికార్జున్ రెడ్డి, గాలివీడు ఎస్సై శివకుమార్ లు బదిలీపై వెళ్లిన సందర్భంగా బుధవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిఎస్పి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి సర్కిల్ పరిధిలో తక్కువ సమయంలో పనిచేసి మంచి మన్ననలు పొందారని ఆయన సీఐ ఎస్ఐలను కొనియాడారు.ఈ ప్రాంతం పోలీసులు ప్రజల్లో మమేకమై సేవలు అందించాలన్నారు. మూడు నెలల్లో ఎన్నికలు వస్తున్నాయని అప్రమత్తంగా ఉండి ఎలాంటి అసంఘాకిక సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. ఇప్పటినుంచి ప్రతి గ్రామంలో పోలీసులు గ్రామ సభలు ఏర్పాటు చేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలాగా ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐలు జీవన్ గంగన బాబు, రామకృష్ణారెడ్డి, తులసీరామ్, సుధాకర్ రెడ్డి, లక్కిరెడ్డిపల్లి ఎస్సై విష్ణువర్ధన్, హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్ యాదవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదివేడు నూతన ఎస్సైగా పి మల్లికార్జున రెడ్డి




**కురబలకోట,మేజర్ న్యూస్ :** ముదివేడు నూతన ఎస్సైగాపిమల్లికార్జునరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై ముబీన్ తాజ్ బదిలీపై రాయచోటికి వెళ్లారు. రాయ చోటిలో పనిచేస్తున్న ఎస్సై మల్లికార్జున్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్సై మాట్లా డుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.ప్రజలకు ఎల్లవేళల అందు బాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమస్యలపై ప్రజలు నేరుగా తనను కలసి విన్న వించ వచ్చునని తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలు,జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీసు సిబ్బంది ఎస్సైకు ఘన స్వాగతం తెలిపారు.

# అంబేద్కర్ స్మృతి వనం ప్రారంభోత్సవ పోస్టర్లను ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రమైన కడప నగరంలోని అపూర్వ కళ్యాణ మండపము నందు బుధవారం జనవరి 19వ తేదీన విజయవాడలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించబోతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం పోస్టర్లను డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, కడప నగర మేయర్ కె. సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి నాయకులు ఆవిష్కరించారు.



# డ్రైవర్లకు మరణదండనగా మారిన 106 సెక్షన్‌ను రద్దు చేయాలి

## హెచ్పీసీఎల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా




**సిద్దవటం మేజర్‌న్యూస్** : డ్రైవర్లకు మరణదండనగా మారిన 106 సెక్షన్ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని హెచ్పీసీఎల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షరీఫ్ హుస్సేన్ డిమాండ్ చేశారు. మండలంలోని భకరాపేట సమీపంలో వున్న హెచ్పీసీఎల్ లో బుధవారం 106 సెక్షన్ ను వెంటనేరద్దుచేయాలనిహెచ్పీసీఎల్ట్యాంకర్స్డ్రైవర్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 కు 99 శాతం లారీ డ్రైవర్లు పేద వర్గాలకు చెందినవారని ఈ సెక్షన్ వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రవేశపెట్టిన 106 సెక్షన్ ను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ లారీ డ్రైవర్స్ అసోసియేషన్స్ ఈ నెల 10 నుంచి 14 వరకు బంద్ కు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. వారికి మద్దతుగా హెచ్పీసీఎల్ ట్యాంకర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ బంద్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వేమారెడ్డి, సుబ్బారెడ్డి, దస్తగిరి, నాగూర్, ఆరీఫ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# భారత చైతన్య యువజన పార్టీ బహిరంగ సభకు తరలివెళ్లిన నాయకులు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా అనంతపురం పట్టణంలో జరిగే భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో రాయలసీమ సింహ గర్జన భారీ బహిరంగ సభకు బద్వేల్ నియోజకవర్గ స్థాయిలో పోరుమామిళ్ల పట్టణం నుండి బుధవారం ఆ పార్టీకి సంబంధించిన నాయకులు కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి దాదాపుగా 30 వాహనాలలో బహిరంగ సభ జయప్రదం చేయుటకు నాయకులు, ప్రజలు తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం బీసీవై పార్టీ అధ్యక్షులు డేవిడ్, నరసింహులు నరసింహ తదితరులు ఈ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.

# మాణిక్యం ఠాగూర్ కోసం వేచి ఉన్న అన్నమయ్య కాంగ్రెస్ శ్రేణులు

**రాయచోటి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్మాణిక్యంఠాగూర్విజయవాడ ఆంధ్ర రత్న భవన్ కు విచ్చేయుచున్న ఆయనకుఅన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పిసిసి మైనార్టీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అమీర్ బాష, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా సెక్రెటరీ బషీర్ అహ్మద్, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ లు స్వాగతం పలకడానికి విజయవాడలోని గవర్నర్ పేట లో వున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ వద్ద చేరుకుని ఠాగూర్ రాక కోసం వేచి ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, జిల్లా కమిటీలు, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు, నియోజకవర్గ కమిటీలు, వివిధ విభాగాల సభ్యులు భారీ సంఖ్యలో భారీగా పాల్గొన్నారని వారు వాట్సాప్ సమాచారాన్ని అందించారు.



మాణిక్య ఠాగూర్ కు స్వాగతం పలకడానికి వేచి ఉన్న అన్నమయ్య కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

# విశ్వవిద్యాలయ వనరులను వినియోగించుకొని... గొప్పవారిగా తయారవ్వండి

## నూతన విద్యార్థుల ప్రేరణ కార్యక్రమంలో వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్






**కడప సెవెన్ రోడ్స్ మేజర్‌న్యూస్ :** ప్రపంచ అవసరాలకు తగ్గట్టు ఉత్తమ విజ్ఞానవంతులైన పౌరులుగా, పరిశోధకులుగా తీర్చి దిద్దడమే యోగివేమన విశ్వవిద్యాలయ లక్ష్యమని ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయం ఏపీజే అబ్దుల్ కలాం ప్రాంగణంలో నూతన విద్యార్థులకు పరిచయ, ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో ఒక ప్రత్యేకత కలిగిన విశ్వవిద్యాలయం వైవీయూ, జాతీయ విద్యా విధానం-2020 అమలు చేస్తున్నామని జ్ఞాన, నైపుణ్య, ప్రయో గ ఆధారిత విద్యను అందజేస్తామన్నారు. మీరు ఈ విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకోవడమే మీరు ప్రగతిదిశగా వెళుతున్నట్లన్నారు. నేర్చుకోవడానికి ఉన్న అన్ని అవకాశాలు ఇక్కడ లభిస్తాయన్నారు. క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, పోటీ ప్రపంచానికి తగ్గట్టు చదువులు, ఆలోచనలు సాగించాలన్నారు. గ్రంథాలయంలో వేల పుస్తకాలు జర్నల్స్ ఉన్నా యని, నిపుణులైన అధ్యాపకుల, పరిశోధకుల సహకారం అందుకోవడానికి సిద్ధం కావాలన్నారు. ప్రధానాచార్యులు ఎన్. రఘునాథరెడ్డి సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సమాజ అవసరాలకు తగ్గ నైపుణ్యాల అందించే బోధన, శిక్షణ ఇక్కడ అందుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతవరణంలో చక్కగా చదువుకుని మీ తల్లి దండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఉద్బోధించారు. మనం ఇక్కడి ఎందుకు వచ్చాం అని మీ మనసులో అనుకొని మీ తల్లిదండ్రుల కష్టాని ఒక సారి స్ఫురణకు తెచ్చుకోవాలన్నారు. విశ్వ విద్యాలయంలో లభించే కోర్సులు, వనరుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సహ ఆచార్యులు డా. సరిత స్వాగతం పలుకగా డా. సునీత ముగింపు వచనాలు పలికారు. సహ ఆచార్యులు డా. రియాజున్నీసా, డా. అనూ ప్రసన్న అతిథులను సభకు పరిచయం చేశారు. కల్చరల్ విభాగ సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, అధ్యాపకులు, స్కాలర్లు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు

# 14వ వార్డులో సామాజిక సమతా సంకల్ప కార్యక్రమం

## - అంబేద్కర్ చిత్రపటానికి షేక్ షబానా,ఎస్.ఏ.కరీముల్లా నివాళి



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా మదనపల్లె మునిసిపాలిటీ 14 వార్డు సచివాలయం నందు బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి వార్డు కౌన్సిలర్ షేక్ షబానా,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లాలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ అస్మత్ జాన్,రమాదేవి, యుసఫ్, సచివాలయం అడ్మిన్ హరి ప్రసాద్ రెడ్డి,సిబ్బంది, వాలంటీర్లు,రఫీయప్రం రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం బాటలో అందరూ నడుచుకుంటామని సూచిస్తూ ఫ్లెక్సీపై మార్కరుతో సంతకం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ నెల 19వ తేదిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహన్ని ఆవిష్కరిస్తున్న నేపథ్యంలో అందులో పాల్గొనడానికి సచివాలయం నుంచి 5 మందిని ఎంపిక చేసి మరియు వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ సూచించిన సామాజిక న్యాయం అందిస్తామని చాటుతూ ప్రతిజ్ఞ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సమాజంలోని అన్ని కులాలకు మతాలకు వర్గాలకు సామాజిక న్యాయం అమలుకు పెద్దపీట చేస్తున్నారని స్పష్టం చేశారు. అలాగే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా జరుగుతున్న విగ్రహావిష్కరణ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎల్ఐసిలో వేతన సవరణ తక్షణం చేపట్టాలి

## ఒక గంట దేశవ్యాప్త సమ్మెలో నినదించిన ఎల్ఐసి సిబ్బంది




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** ఎల్ఐసి యాజమాన్యం సంస్థలో వేతన సవరణ తక్షణం చేపట్టాలని సిబ్బంది సంఘాల జాయింట్ ఫ్రంట్ నాయకులు వెంకట రామిరెడ్డి, టీ అది నారాయణ, నర్సింహులు డిమాండ్ చేశారు. యూనియన్ అధ్యక్షులు వై కళ్యాణ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, డిసెంబర్ నెలలో చర్చలని ఉద్యోగ సంఘాలనుఆహ్వానించి, వాటి ని అర్థాంతరంగా వాయిదా వేశారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకింగ్ రంగంలో వేతన సంవత్సరం చర్చలు కొలిక్కి వచ్చాయని, ఎల్ఐసి లో వేతన సవరణ గడువు ముగిసి 18 నెలలైనా, ఇంకా చర్చలే ప్రారంభం కాకపోవడం అన్యాయం అన్నారు. ప్రైవేటు కంపెనీల నుంచి అనైతిక పోటీ తర్వాత కూడా బీమా రంగంలో ఎల్ఐసి ని ప్రపంచంలోనే నాలుగవ బలమైన బీమా సంస్థగా నిలబెట్టిన ఘనత సిబ్బందిదేనని అన్నారు. నూతన పెన్షన్ స్కీం వర్తించే సిబ్బంది విషయంలో 14% యాజమాన్యపిఎఫ్వాటాఇస్తూతక్షణం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. అన్ని కేడర్లలో ఎల్ఐసిలో అవసరమైన మేర నూతన నియామకాలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సిబ్బందికి సంబంధించిన అంశాలలో యాజమాన్య ఏకపక్ష వైఖరిని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సమ్మె కార్యక్రమంలో యూనియన్ల నాయకులు సుధాకర్ రెడ్డి,నర్సింహ, నీహారిక,నర్సింహులు, నాగరాజు, నిర్మల,మోహన్ రెడ్డి,దావూద్‌బాషా,బ్రమయ్య,నర్సింహం, జనార్దనా,నగ శేఖర రావు, రం కిషోర్, సుబ్బారాయుడు, రధయ్య, ప్రభవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని లేని రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

## రాష్ట్రంలో కనుచూపుమేరలో కనపడని అభివృద్ధి - కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పాముల బ్రహ్మానంద రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో రాష్ట్రానికి రాజధాని అనేది లేకుండ పోయిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి అన్నారు బుధవారం బి ఆర్ రెసిడెన్సి లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని అనేది కనుచూపుమేర చూసినా కూడా ఎక్కడ పూర్తి కాలేదని ఆయన అన్నారు విభజన చట్టంలోని ఉక్కు పరిశ్రమకు అతిగతి లేకుండా పోయింది అలాగే పోలవరం ప్రాజెక్టు కూడా ఎక్కడ అభివృద్ధి అనేది జరగలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని ఏది అనేది చెప్పుకోలేని పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలు ఉన్నారు అని అన్నారు రాజధాని ని అమరావతిని అభివృద్ధి చేసిందంటే 8000 ఎకరాలు భూమి ప్రైవేట్ డెవలప్మెంట్ గాని ప్రభుత్వపరమైన డెవలప్మెంట్ గాని దాని మీద వచ్చే ఆదాయం గాని జిఎస్టి కానీ వచ్చే ఆదాయం 8000 ఎకరాల పైన మేధావులు చెప్తున్న ప్రకారం దాదాపు 8 లక్షల కోట్ల రూపాయలు ఆదాయం వచ్చి ఉండేదని అన్నారు అది వదిలిపెట్టి అసమర్థత పాలనతో మూడు రాజధానులు అని చెప్పిఇంతవరకు ప్రజలను మభ్యపెట్టి అక్కడ రాజధాని ఇక్కడ రాజధాని విశాఖ రాజధాని అని చెప్పి ఇంత వరకుఎక్కడఅభివృద్ధి చేసిన దాఖలాలు లేవు అని అన్నారు దాదాపు ఐదు సంవత్సరాలు పరిపాలన కావా స్తున్న ఇప్పుడు దిక్కుతోచగా అసమర్థత పాలనతో మారేవారు మారకుండా నిందలు ఎమ్మెల్యేలపై నెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు

# వైకాపా పాలనలో రాష్ట్రంలో కుంటుపడిన అభివృద్ధి

**– వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం తప్పదు – బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు**




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం మదనపల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి,మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,కృష్ణయ్య వర్మలతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర అభివృద్ధి కోసం మంజూరు చేసే నిధులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రక్కదోవ పట్టిస్తున్నారన్నారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు.రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని,మదనపల్లిలోటమోటా ప్రాసె సిం గ్ యూనిట్‌ఏర్పాటు చేస్తామనే హామీలు ఏమయ్యా యని ప్రశ్నిం చారు.వైకాపా ప్రజా ప్రతినిధులు రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టిసొంత ప్రయోజ నాల కోసం ఎంపర్లాడుతున్నారని విమర్శిం చారు. రాజంపేటకు రెండు సార్లు ఎంపీగా పనిచేసిన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి చేసింది శూన్య మ న్నారు. దీనిపై చర్చకు ఎంపీ సిద్ధమాఅనిసవాల్ విసిరారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డినిచూసి కాదు మమ్మల్ని చూసి ఓట్లు వేయాలని ఆ పార్టీ నేతలు స్థానిక ఓటర్లను బ్రతిమాలాడే పరిస్థితి నెలకొంద న్నారు.కేంద్రం పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి తగ్గిం చడం లేదని,వచ్చిన ఆదాయంతో అభివృద్ధి చేయడం లేదన్నారు.వైకాపా విధానాలతో ప్రజలు విసిగిపోయారని,వచ్చేఎన్నికల్లోఆ పార్టీకి గుణ పాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వచొరవేనన్నారు.దేశప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారని,త్వరలో జరుగబోవు దేశ సార్వత్రిక ఎన్నికల్లో ఏపీతోపాటు అన్ని రాష్ట్రాల్లో విజయం సాధించి,కేంద్రంలో మూడోసారి అధికారం చేపడతామని ఆయన ధీమా చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న పోతుగుంట రమేష్‌నాయుడు

రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : రాజంపేటలోని బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అని మండిపడ్డారు నిరుపేదల కోసం కేంద్ర ప్రభుత్వం 25 లక్షల ఇల్లు ఇస్తే ఇంతవరకు దాంట్లో ఒక 20 శాతం కూడా పూర్తి చేయలేక పోయాడు ఇది వారికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం గ్రామాల్లో ఇల్లు లేక పేద ప్రజలు ఇప్పటికి ఇబ్బంది పడుతున్నారని అన్నారు వైసీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల అవకతవకలు కు పాల్పడుతుందని స్థానిక సచివాలయ సిబ్బందివాలంటరీ తో కలిసి కుమ్మక్కై ఓటర్ల జాబితాలో అడ్డు అదుపు లేకుండా దొంగ ఓట్లకు ఎక్కిం చుకోవడానికి ఉన్న ఓటర్లను తొలగిస్తూ పూర్తిగా ఓటర్ల అవకతవకలకు పాల్పడుతుందని దీని ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి దొంగ ఓట్లను తొలగించి అర్హులైన అందరికీ ఓటు కల్పించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది రాష్ట్ర ప్రజలందరూ ఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడానికి మరో మూడు నెలల్లో సిద్ధంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అమ్మకాలపై ఉక్కు పాదం : ఎస్సై రోషన్



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండల పరిధిలో అక్రమ మద్యం అమ్మకాలపై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని సింహాద్రి పురం ఎస్ఐ రోషన్ పేర్కొన్నారు.వాటిలో భాగంగా బుధవారం సింహాద్రిపురం మండలం, బిదినాం చేర్ల గ్రామంలోని ముద్దాయి ఇంటి ముందు తెల్లటి సంచిలో మద్యం బాటిల్ లను వుంచుకొని గ్రామంలోని ప్రజలకు ప్రభుత్వ రేటు కంటే ఎక్కువ మొత్తానికి ఒక వ్యక్తి అమ్ముతున్నాడని 10.01.2024 వ తేదీన సమాచారం రావడంతో సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ ఎస్సై రోషన్ ఆయన నేను నా సిబ్బంది సహాయంతో చట్ట పరమైన అనుమతి లేకుండా అధిక రేట్లకు గ్రామంలోని వారికి మద్యం బాటిల్ లను అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి రాయల్ ప్యాలెస్ వి సూపి బ్రాందీ 180ఎంఎల్6 లిక్వడ్ బాటిల్స్ ఈ పిక్ ఫ్రీ సర్వీస్ క్లాసిక్ విస్కీ 180ఎంఎల్ 2 లిక్విడ్ బాటిల్స్ ఇతర కంపెనీల బ్రాండ్ బాటిల్లను స్వాధీనం చేసుకోని అతనిని అరెస్ట్ చేసి అతనిపైకేసునమోదుచేయడం అయినది. సింహాద్రిపురం మండలం నందు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు ఉన్న 9121100613 నెంబర్ కి కాల్ చేసి తెలియ చేయగలరు, అట్టి వారి పేర్లు గోప్యంగా ఉంచబడును మరియు వారికి పారితోషకం ఇవ్వబడును అని సింహాద్రిపురం ఎస్సైతెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వార్ధ రాజకీయాల కోసం యువతను వాడుకోవద్దు

**ఊహ తెలిసినప్పటినుండిక వైయస్ కుటుంబంపై అభిమానమే – బలవంతపు కండువాలు సరికాదు – ఏపీసివిల్‌సప్లై డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి**




**పులివెందుల మేజర్ న్యూస్ :** టిడిపి నేతలు స్వార్ధ రాజకీయాల కోసం యువతను వాడుకోవద్దని ఊహ తెలిసినప్పటి నుండి వైయస్ కుటుంబం పై అభిమానం చూపే ఓటు హక్కు కూడా లేని యువతను పార్టీలోకి ఆహ్వానిస్తూ బలవంతపు కండువాలు కప్పడం బిటెక్ రవికి సరికాదు అని ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వం నుండి వైయస్ కుటుంబంతో నడుస్తూ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కుటుంబం మొత్తం వైయస్ జగన్మోహన్ రెడ్డి పట్ల ఆప్యాయత అభిమానం చూపిస్తున్నటువంటి కుటుంబాలకు చెందినటువంటి పిల్లలను తనకుడి కోసం వాడుకోవడం కుటుంబాలలో చిచ్చు పెట్టడం వంటి చర్యలు సరికాదు అని, కనీసం ఓటు హక్కు కూడ లేని అభం శుభం తెలియని క్రికెట్ ఆడుతున్న మైనర్లకు సినిమా టిక్కెట్లు ఇస్తాం, క్రికెట్ కిట్లు ఇప్పిస్తాం, అంటు దారిన పోతున్న వాళ్లకు బలవంతంగా టీడీపీ కండువాలు బీటెక్ రవి వేశారని పిల్లల తల్లిదండ్రులు బషీర్ ,ఫక్రుబిలు వాపోయారు. మంగళవారం టిడిపి పార్టీలో చేరిన పిల్లలస్వచ్చందంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు తల్లిదండ్రులతో వచ్చి స్వచ్ఛందంగా వైకాపా పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కుళ్లాయప్ప, అజయ్ కుమార్, బాబాజాన్, సమ్మద్, మహ్మద్, హాజీ భాష ,అబ్దుల్, హుస్సేన్ లకు ఏపీ సివిల్ సప్లయర్స్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ చిన్నప్ప, జేసిఎస్ ఇంచార్జ్ పార్న పల్లి కిషోర్ లు పార్టీ కండువాలు తప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు ఉనికిని కాపాడుకు నేందుకు ఎవరికంటే వారికి పార్టీలు కండువాలు కప్పడం ఏమిటని వారు ప్రశ్నించారు.టీడీపీలో వున్న వాళ్ళనే మళ్ళీ టీడీపీ లోకి చేర్చుకుంటూ, చిన్న పిల్లలకు తాయిలాలు చూపించి వారికి కండువాలు కప్పడం కొత్త కాదన్నారు . టీడీపీ లో చేరికలు అంటు చెప్పటం, దానిని పచ్చ మీడియాలో పెద్ద వార్తగా రాయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్, బాలయ్య, చందమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల కడప జిల్లా అధ్యక్షునిగా ఎగువగడ్డ రంగయ్య ఏకగ్రీవ ఎన్నిక



**కడప మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సంఘం కడప జిల్లా అధ్యక్షుడు పత్తూరుగురుస్వామిఆధ్వర్యంలో2024నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగినది. కడప నగరం కో–ఆపరేటివ్ కాలనీ సొసైటీ కళ్యాణ మండపంలో చాలా పెద్ద ఎత్తున కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంక్షేమ సంఘం అధ్యక్షులు కనకారావు, రాష్ట్ర కార్యదర్శి సూరిబాబు, రాష్ట్ర కళాకారుల అధ్యక్షులు యలమందరావు, గౌరవాధ్యక్షులు యల్లమందరావు, రాయచోటి వంతాడి వెంకటేశ్వర్లు, బీసీ అధ్యక్షులు లింగమూర్తి, బీసీ సభ్యులు, వాయిద్య కళాకారులు కమిటీ సభ్యులు, వృత్తి కళాకారులు, ఉద్యోగ కమిటీ, హెల్త్ కమిటీ హాజరయ్యారు. ఈ కార్యక్రమం అనంతరం అందరి సమక్షంలో నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారుల కడప జిల్లా అధ్యక్షులుగా ఎగువగడ్డ రంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నన్ను ఎన్నుకున్న పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన కమిటీ అధ్యక్షులు పత్తూరు గురుస్వామి, కమిటీ సభ్యులకు, నాయి బ్రాహ్మణ వాయిద్య కళాకారులకు అందరికీ కడప జిల్లా అధ్యక్షులు ఎగువగడ్డ రంగయ్య అభినందనలు తెలిపారు.

# సంతకాలతో సంఘీభావం

**23వ వార్డు కౌన్సిలర్ కొండలరావు**



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** విజయవాడలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్నటువంటి భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సంఘీభావంగా మేము సైతం అంటూ 23వ వార్డు కౌన్సిలర్ కొండలరావు చేతుల మీదుగా సంతకాల సేకరణ చేపట్టారు. వాటిలో భాగంగా బుధవారం 23వ వార్డు సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసనటువంటి కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసిఘననివాళులర్పించి,ఈసందర్భంగా కౌన్సిలర్ కొండలరావు మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన భారత రాజ్యాంగాన్ని రూపొందించి నిర్మిస్తూ అనుగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసినటువంటి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌అనివారిసేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో ఏర్పాటు చేస్తున్నటువంటివిగ్రహానికిమనవంతు బాధ్యతగా నేడు సంతకాల కార్యక్రమం నిర్వహించడం శుభపరినమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకుడు సోపాలవీర జెసిఎస్ కన్వీనర్ చంద్రమౌళి కోడిగుడ్ల సంపత్ ఇతర వైకాపా నాయకులు వార్డు ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్సీ సెల్ అధ్యక్షులుగా మిద్దె మురళి నియామకం



**తొండూరు మేజర్ న్యూస్ :** పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి బీటెక్ రవి ఆదేశాల మేరకు తొండూరు మండల ఎస్సి సెల్ అధ్యక్షులుగా మిద్దె మురళిని నియమించడం జరిగిందిపులివెందుల నియోజకవర్గంతొండూరుమండలం మదూరు గ్రామానికి చెందిన మిద్దె.మురళి ని ఎంపికచేశారని తొండూరు మండల టిడిపి నాయకుడు శివ మోహన్ రెడ్డి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ నాకు సహకరించిన పెద్దలు తొండూరు మండల పరిశీలకులు మా రెడ్డి జయ భరత్ రెడ్డికి తొండూరు మండల అధ్యక్షులు శివ మోహన్ రెడ్డికి, తొండూరు మండల నాయకులకు, మదూరు టిడిపి నాయకులు ఆదర్శ్ కు టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లేష్ కు ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ శివాంజనేయులుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం నియోజకవర్గ జిల్లా అగ్రశ్రేణి నాయకులతో కలిసి పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ గెలుపు కోసం కృషి చేస్తాను ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో 80 కుటుంబాల టిడిపిలో చేరిక



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం సోమయాజులపల్లె గ్రామానికి చెందిన వైకాపా నాయకులు తెదేపా లో పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక మైదుకూరు నియోజ వర్గం మైదుకూరు మండలం సోమయాజుల పల్లె గ్రామానికి చెందిన శీర్ల నాగసుబ్బయ్య,అవిలి రామకృష్ణ, అవిలి శ్రీదేవి ఎక్స్ జడ్పిటిసిపోలయ్య, మురళి, ఆంజనేయులు,చెన్నయ్య,నాగయ్య వారి అనుచర వర్గం సుమారు 80 కుటుంబాల వారు వైకాపా నుండి తెదేపా లో మోదుకూరు టిడిపి ఇన్ చార్జీ మాజీ టిటిడి చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ మాపై నమ్మకం తోపార్టీలో చేరిన వారికి అన్నివిధాల సముచిత స్థానం ఇస్తానని అందరితో కలసి పనిచేసి వచ్చేఎన్నికల్లోకష్టపడినా గెలుపుకు కృషి చేయాలనికోరడమైనదికార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమయ్య తో పాటు జనసేన ఇన్ ఛార్జ్ పందిటి మల్హోత్రా తెదేపా సీనియర్ నాయకులు రామచద్ర నాయుడు ,నాగ మొహన్,సుబ్బారెడ్డి,చంద్ర ఓబుల్ రెడ్డి తదితర నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.




## విలేఖరులు కావలెను

**17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.**

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలు విజయవంతం

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని అన్ని సచివాలయ కేంద్రాల పరిధిలో గల క్రీడాకారుల క్రికెట్ పోటీల క్రీడల ను సందర్శించిన ఎంపీడీవో మహబూబ్ బి, పాటల పోటీలను తిలకించారు . ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూక్రీడలలోయువతతమ సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలని క్రీడల ద్వారా దృఢత్వం విశ్వాసం ధైర్యం తో పాటు నమ్మకము ఐకమత్యము తో క్రీడల పట్ల యువత తమ ప్రతిభను కనబరుచుకోవాల్సిన అవసరం ఎంతైనాఉందనితెలిపారు. మండలంలోనిఅన్ని సచివాలయాల పరిధిలో క్రీడలు విజయవంతంగానిర్వహించడంజరిగిందని కలసపాడు ఎంపీడీఓ పేర్కొన్నారు. సందర్భంగా క్రీడా పోటీలలో గెలుపొందిన వారికీ జిల్లా స్థాయి లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి పి. ఈ. టి. లు ,సగిలి సుమన్, రవిచంద్ర, రమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





రైల్వే కోడూరు మేజర్ న్యూస్: ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీ ఎండీసీ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు అన్నమయ్య జిల్లా స్థాయిలో రాయచోటిలో మంగళవారం ప్రభుత్వం నిర్వహించిన చెకుముకి టాలెంట్ పోటీలలో రెండవ స్థానంలో నిలిచారు. పదవ తరగతి చెందిన విద్యార్థిని నికిత రేచల్, తొమ్మిదవ తరగతికి చెందిన చేతన్ రెడ్డి, ఎనిమిదవ తరగతికి చెందిన భవాని, జిల్లాస్థాయిలో 30 మండలాల నుంచి పాల్గొన్న విద్యార్థులలో రెండవ స్థానంలో నిలిచినట్లు పాఠశాల యాజమాన్యం తెలియజేశారు.

## టిడిపి సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరికీ 10లక్షల ఉచిత భీమా

- ఆహ్వానిస్తే టిడిపి రా కదలిరా సభకు హాజరవుతా..
- టిడిపి గెలుపు కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తా..
- టిక్కెట్ ప్రకటించిన తరువాత ఇంఛార్జ్ పై మాట్లాడతా..
- టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి సాయినాథ్ శర్మ..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వం కలిగి పార్టీని అమ్ముకున్న వారికి కాకుండా పార్టీని నమ్ముకున్న ప్రతీ ఒక్కరికీ ఉచితంగా 10లక్షల ఉచిత భీమా తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్నానని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి సాయినాథ్ శర్మ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ కమలాపురంలో టిడిపి అధిష్టానం గెలిచే గెలుపు గుర్రానికే టిక్కెట్ ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా కమలాపురం నియోజకవర్గంలో టిడిపి అధిష్టానం పార్టీ కోసం పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉన్న నాయకునికి టిక్కెట్ కేటాయిస్తే వారి గెలుపు కోసం పూర్తిస్థాయిలో తాను తన అనుచరులు పని చేస్తామన్నారు. ఈ నెల 19వ తేదీన కమలాపురంలో నిర్వహించే రా.. కదలిరా బహిరంగ సభకు సమాచారమిచ్చి ఆహ్వానిస్తే ఖచ్చితంగా హాజరవుతానన్నారు. ప్రస్తుత టిడిపి ఇంఛార్జ్ గురించి టిడిపి అధిష్టానం టిక్కెట్లు కేటాయించిన తరువాత మాట్లాడతానన్నారు..


సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...
**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## రా...! కదలిరా...! సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే వ్యక్తిగత దూషణలు చేస్తున్న వైసీపీ ఎమ్మెల్యేలు

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్

చెన్నూరు మేజర్ న్యూస్:రా కదలిరా చంద్రబాబు సభలకు యువత,మహిళలు స్వచ్ఛందంగా వస్తున్న ప్రజలను చూసి ఓర్వలేకనే వైసీపీ ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషనలకు పాల్పడుతున్నారని టీడీపీ కడప జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. బుధవారం మన్నూర్ అక్బర్ విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అయన ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని ఉద్యోగ, ఉపాధి కల్పన,త్రాగు, సాగునీరు ప్రాజెక్టు పూర్తి చేయడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే కాక సంక్షేమ పథకాలు అమలు చేయగల సామర్థ్యం చంద్రబాబుకేఉందన్నారు. బాబు వస్తే అమరావతి రాజధాని శరవేగంగా అభివృద్ధి జరుగుతుందని ప్రజలు నమ్మి చంద్రబాబు నాయుడు ఎక్కడికి పోతే అక్కడ ప్రజలు తెలుసుకోని తండోపతండాలుగా ప్రజలు వస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు సభల్లో వైసీపీ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తుంటే వైసీపీ ఎమ్మెల్యేలు జవాబు చెప్పలేక చంద్రబాబు నాయుడు మీద వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని ఇది మంచిది కాదని హితవుపలికారు. చంద్రబాబు నాయుడు సభల్లో ఆయన ముగిసి పోయేంత వరకు ప్రజలు కదలకుండా ఉంటున్నారని అదే బస్సు యాత్రలైతే మోదలవకుండానే పోలీసులు జనాలను నివారించిన ఉండలేము ప్రభో అంటూ ఎక్కడిక్కడ వెళుతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు వ్యవస్థలను పటిష్ట పరిచి వాటి ద్వారా ప్రజలకు మంచి జరిగే కార్యక్రమాలు చేస్తారని, ఉద్యోగస్తులకు భద్రత కల్పిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి గగ్గుటూర్ నజిర్,మైనారిటీ నాయకులు రూపనగుడి హుస్సేన్, బాబయ్య, అజంతుల్లా తదితరులు పాల్గొన్నారు.



## సూర్య దినపత్రిక వార్తకు స్పందన



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం భాకరాపురానికి దగ్గరలో కరెంటు స్తంభానికి అల్లుకుపోయిన తీగలను సూర్య పత్రికలో ,"నిధులుంటే నిరంతరాయం లేకపోతే నిర్లక్ష్యం "అనే శీర్షిక నా వార్త ప్రచురితమైన విషయంపాఠకులకువిధితమే తక్షణమే స్పందించిన విద్యుత్ అధికారులు కరెంటు స్తంభానికి ఉన్నటు వంటి తీగలను తొలగించారు విద్యుత్ అధికారుల చొరవను మరియు సూర్య పత్రికను స్థానిక గ్రామాల ప్రజలు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది సమస్యలను సూర్య దినపత్రిక ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో బాగా కృషి చేస్తున్నారని ప్రత్యేకంగా అభినందించారు ఏది ఏమైనాప్పటికీ కరెంటు స్తంభానికి ఉన్న తీగలను తొలగించడంతో సమస్య తీరిందని ప్రజల ఆనందం వ్యక్తం చేశారు

# ఎస్మకు భయపడేది లేదు



లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద 30వ రోజు నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఎస్మా చట్టం ప్రయోగిస్తామని తక్షణం విధుల్లో చేరాలని వత్తిడి చేస్తున్నప్పటికీ భయపడే ప్రసక్తి లేదని ప్రాజెక్టు అధ్యక్షుడు సుకుమారి అన్నారు. లక్కిరెడ్డిపల్లి మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయంవద్ద30రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురలు సుకుమారి మాట్లాడుతూ పాదయాత్రలో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చి జగన్మోహన్ రెడ్డి విస్మరించారని 30 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తుంటే స్పందించకపోవడం దారుణమని ఎస్మా ప్రయోగించి విధులనుంచి తొలగిస్తామని బెదిరింపు పాల్పడు తున్నారని అంగన్వాడీలు ఎస్మా చట్ట పరిధిలోకి రారని ప్రభుత్వ బెదిరింపు లకు భయపడే ప్రసక్తే లేదని ప్రభుత్వం స్పందించి తక్షణం వేతనాలు 26,000 పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి ప్రాజెక్టు కార్యదర్శి ఓబులమ్మ సెక్టార్ లీడర్లు రామాపురం లక్కిరెడ్డిపల్లి గాలివీడు మండలాలకు చెందిన అంగన్వాడీ కర్యకర్తలు పాల్గొన్నారు

## దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు పంపిణీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దివ్యాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్లు కమల్ భాష పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసీపీ జిల్లా అధికారప్రతినిధిపగిడాల దస్తగిరి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ వైసిపి నాయకులు ఎద్దుల రాయపరెడ్డి పాల్గొన్నారు.

## సత్తాచాటిన మిట్స్ కళాశాల విద్యార్థులు

**- జపాన్ ఐవాటి యూనివర్సిటీ ఇంటర్నషిప్‌కు ఎంపిక**

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో చివరి సంవత్సరము చదువుతున్న తహసీన్,మోక్షిత రెడ్డి మరియు చైతన్యలు జపాన్ లోని ఐవాటి ప్రిఫెక్చురల్ యూనివర్సిటీ ఇంటర్న్షిప్‌కు ఎంపికయినట్లు కళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్‌సి.యువరాజ్‌తెలిపారు. ఈసందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ విద్యార్థులు 3 నెలల పరిశోధన ఇంటర్న్‌షిప్ కోసం జపాన్ దేశానికి వెళ్లారని ఆయన అన్నారు.వీరు ఐవాటి ప్రిఫెక్చురల్ యూనివర్శిటీ-జపానులో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సుపై పరిశోధనలు చేస్తారని ఆయనఅన్నారు. ఎంపికయినవిద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్.ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌కీర్తినాదెళ్ల, ప్రిన్సిపాల్‌డాక్టర్ సి.యువరాజ్, డీన్ ఇంటర్నేషనల్ డాక్టర్ శ్రీమంత బసు,ఇంటర్నేషనల్ రిలేషన్స్ సీని యర్ మేనేజర్ యు.విజయ లక్ష్మి తదితరులు అభినందనలు తెలియజేశారు.





## ఈ నెల 14న శ్రీగోదా,శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం

**- వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొరివి జగన్నాథ్ రెడ్డి**

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** భోగి పండుగను పురస్కరించుకొని ఈ నెల 14వ తేదీన తెట్టులోని శ్రీరుక్మిణి, సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయం నందు శ్రీగోదా,శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొరివి జగన్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ మదనపల్లె వాసవి క్లబ్ మరియు వాసవి,వనిత సెంట్రల్ వారి సౌజన్యంతో శ్రీగోదా, శ్రీకృష్ణ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి తెట్టు సర్పంచ్ నులక మనోహర్ రెడ్డి,ఎంపిటిసి గూరి సుశీలమ్మలు హాజర వుతారన్నారు. కళ్యాణోత్సవంలో భాగంగా స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరించి,విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం వాసవి క్లబ్ ఆధ్వ ర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కావున భక్తులు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కల్యాణోత్సవాన్నీ తిలకించి పులకించాలన్నారు.

## కృష్ణాలయంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శివాలయం సమీపంలోని శ్రీ కృష్ణాలయంలో బుధవారం శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీలకుడాక్టర్ జ్యోతి, వన్ టౌన్ ఎస్ఐ హైమావతి, గృహిణికుమారి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈముగ్గులపోటీలలో మొదటి బహుమతి సుమలత, ద్వితీయ బహుమతి రామ తులసి, మూడవ బహుమతి ఈశ్వరికి కమిటీ తరపున బహుమతులు అందజేయగా, శ్రీకృష్ణుని బొమ్మ ముగ్గు వేసిన సుమలత అనే మహిళకు రామయ్య యాదవ్ ప్రత్యేక బహుమతి అందజేశారు. సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ కన్సోలేషన్ బహుమతులు చల్లా రాజగోపాల్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు మరవరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ భావితరాలకు తమ సంస్కృతి సంప్రదాయాలను తెలిపి, తమ పండుగలు,



విశేషాలు తెలిపి వాటి అభివృద్ధికి కృషి చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గండి ఆంజనేయులు, విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, శ్రీనివాసులు యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయంలో సంక్రాంతి వేడుకలు

**- పోటీలు నిర్వహించబడును - ఆలయ కమిటీ చైర్మన్ నగిరి శ్రీకాంత్**

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ నగిరి శ్రీకాంత్ పేర్కొన్నారు.సంక్రాంతి వేడుకలలో భాగంగా దువ్వూరు మండలంలోని ఇడమడక గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి పార్వేట మహోత్సవం 15 సోమవారం మకర సంక్రాంతి నాడు వేకువజాము నుండే సుప్రభాతసేవ, వివిధ అర్చనలు , అభిషేకములు, మహానైవేద్యం మహామంగళహారతి వంటి కార్యక్రమాలతో పాటు సాయంత్రం నాలుగు గంటలకు మంగళవాయిద్యాలు, కోలాటం, చెక్కభజన మేదలగు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ స్వామి వారి పార్వేట మహోత్సవం నిర్వహించనున్నారు. అదే రోజు ఉదయం తొమ్మిది నుండి ట్రాక్టర్ ఇంజన్ లాగు పోటీలు(బలప్రదర్శన), 16వతేది మంగళవారం బైక్ స్లో (ద్విచక్ర వాహ నాన్ని నిదానంగా నడుపుట)వంటిపోటీ కార్యక్ర మాలు నిర్వహించి బహుమతులు అందజేయ నున్నట్లు చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్త, మండలి చైర్మన్ నగిరి శ్రీకాంత్, ఈవో ఫణి సుజయ శీల, కమిటీ సభ్యులుపూజారి వెంకటేష్, చక్రపాణి, శారదమ్మలు తెలిపారు. కావున పోటీలలో పాల్గొని వారు కమిటీ వారిని సంప్రదించాలని తెలిపారు



లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం



## స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం

**- అపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రమణారెడ్డి వెల్లడి**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక శ్రీవికాస్ జూనియర్ కాలేజీలో వివేకానంద జయంతిని బుధవారం ముందస్తుగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏబీవీపీ రాష్ట్ర పాఠశాలల కన్వీనర్ సాయిహితేష్ అధ్యక్షత వహిం చగా, ప్రధాన వక్తగా విచ్చేసిన ఆం ధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కే.రమణారెడ్డి మాట్లాడుతూ జనవరి 12 వివేకా నంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడంఆనవాయితీఅన్నారు. స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం,వారు భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలను,హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని అమెరికాలోని చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభల్లో వెలుగెత్తి చాటారు. ఇనప కండరాలు ఉక్కు నరాలు కలిగిన యువత దేశానికి కావాలని,అటువంటి యువకులు మాత్రమే ఈ దేశాన్ని మార్చగలరని ప్రబోధించారన్నారు. స్వామి వివేకానంద ఆలోచనలు ఏబీవీపీ యువతలోకి తీసుకుపోవడం కోసం అనేక కార్యక్రమాలు చేస్తుందని రమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వికాస్ కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్,ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కుసుమ, గౌతమ్, దినేష్, రాజు,తేజ విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపికి రాజ్యశ్యామల చండీ హోమ ఫలం లభిస్తుంది

**- రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యం - తెదేపా నేత కట్టా దొరస్వామి నాయుడు స్పష్టం**

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఈనెల 6,7,8 తేదీల్లో మదనపల్లి పట్టణంలోని ఎన్.వి.ఆర్ కళ్యాణ మండపం నందు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రి కావాలని నిర్వహించిన శ్రీదశమహావిద్య రాజ్యశ్యామల చండీ హోమ ఫలం తెలుగుదేశం పార్టీకి సిద్ధిస్తుందని హోమ నిర్వాహకులు,తంబళ్లపల్లి నియోజకవర్గం తెదేపా నేత కట్టా దొరస్వామి నాయుడు స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేరుప్రఖ్యాతులు గడించిన వేదపండితులచే మూడు రోజులపాటు ఈ హోమం ఎంతో అద్భుతంగా నిర్వహించడం జరిగిందన్నారు. తంబళ్లపల్లి,మదనపల్లి,పుంగనూరు,పీలేరు నియోజకవర్గాల పార్టీ నాయకులకు అనుకూలంగా ఉండేందుకు మదనపల్లిలో ఈ హోమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.తమ ఆహ్వానం మేరకు ఈ హోమానికి విచ్చేసి జయప్రదం చేసిన తెలుగుదేశం పార్టీ ప్రముఖ నాయకులకు,కార్యకర్తలు,స్థానికులు మరియు ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేసుకుంటున్నానన్నారు. రాష్ట్రం సస్య శ్యామలం కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారం




చేపట్టి,చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇంతటి బృహత్తర హోమాన్ని దిగ్విజయంగా ముగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై బెదిరింపు చర్యలు చేపడితే భస్మం అవుతుంది



అంగన్వాడీలు ఉరి తాళ్లతో నిరసన చేస్తున్న దృశ్యం

## అంగన్వాడి వర్కర్స్ యూనియన్స్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** గత 30 రోజులుగా రాష్ట్రమంతా అంగన్వాడి వర్కర్స్ అందరూ సమ్మెలో చేస్తుంటే వారిపైన వర్తించని చట్టం ఎస్మా జీవో నెంబర్-2 తెచ్చి ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు అయినా వెనకడుగు వేసే పరిస్థితి లేదని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పట్టణంలోనీ ఐసిడిఎస్ కార్యాలయం నందు ఉరితాడుతో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మీదేవి,భాగ్యమ్మ కులాయమ్మ గారి ఆధ్వర్యంలో ఉరితాలతో నిరసన వ్యక్తం చేశారు ఈ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు న్యాయం చేయకపోతే మాకు ఉరిశిక్షే శరణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ చేస్తున్న సమ్మెకు మద్దతుగాసీపీఎం పట్టణ కార్యదర్శి జి. ఏసుదాసు, సిఐటియు పట్టణ కార్యదర్శి విజయ్ లు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం 26000 వేల రూపాయలు ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం 30రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మాత్రం సమ్మెను ఏవిధంగానైనా విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు. అందుకే అంగన్వాడి వర్కర్స్ పైన ఏస్మా చట్టం జీవో నెంబర్-2 తెచ్చి వారిని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారనీ అలా చేస్తే అంగన్వాడి వర్కర్స్ చేతిలో ఈ రాష్ట్రం ప్రభుత్వం భస్మం అవుతుందని తెలిపారు. అసలే ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే మరోవైపు అన్ని సమస్యలు పరిష్కరించాం. అయినా సమ్మె చేస్తున్నారని అంగన్వాడీలపై తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు. 30రోజులుగా కుటుంబాలకు, దూరమై రోడ్ల మీదకు వచ్చారని పండుగలు, పబ్బాలు కూడా పస్తులతో గడిచి పోతున్నాయని, సంతోషాలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పుట్టిన రోజులు ,సంస్కృతి కార్యక్రమాలు, సభలు , అంటూ ఆనందంగా ఉన్నారు కానీ అక్క చెల్లెమ్మలు రోడ్డుపైన సమ్మె చేసుకుంటే వారి బాధలు కనపడలేద అని ప్రశ్నించారు?అయినా ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా వెనుకడుగు వేసేది లేదని ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకొని హక్కులు సాధించుకుంటామని అంగన్వాడీలసత్తాచాటుతామని స్పష్టం చేశారు.సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కన్నా అదనంగా రూ 1000 వేతనంఇస్తామనిజగన్‌మోహన్‌రెడ్డి రెడ్డి హామీ ఇచ్చారని మాటలు ఏమైనాయని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని తక్షణమే అమలు చేయాలన్నారు. అలాగే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చి, మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఐసిడిఎస్ కు బడ్జెట్ కేటాయింపులు చేసి నిధులు పెంచి, ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలని చెప్పారు. అర్హులైన హెల్పర్స్ కు ప్రమోషనుల నిబంధనలను రూపొందించి, ప్రమోషన్ల వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న 2017 టిఏ, డిఏతో పాటు ఇతర బకాయిల బిల్లులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ బాధ్యుడు వినయ్ కుమార్ ఏఐటియుసి నాయకులు ఓబులేసు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు అందరూ పాల్గొన్నారు.

# గడిపాడులో వేదమంత్రోక్షణల మధ్య చండికాయాగం

- బెంగుళూరు వేదపండితులు హాజరు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో వెలిసిన శ్రీదేవి భూదేవి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు చండీకాయాగం మంత్రోక్షణల మధ్య నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం మూడవరోజు సూక్తాది పఠనం కలశస్త్ర దేవతా పూజ, చండికాయాగం వేద బ్రాహ్మణులచే నిర్వహించారు. సాయంత్రం లలిత సహస్రనామ లక్షర్చన,అష్టావధాన సేవ, మహా మంగళహారతి నిర్వహించారు. చండికయాగం బెంగళూరు నుంచి వచ్చిన వేద బ్రాహ్మణులు నిర్వహించారు ఈ కార్యక్రమం సువర్ల గీతాదేవి, సువర్ల శ్రీనివాస శాస్త్రి ధర్మపత్ని భవాని గాయత్రీ దేవి, వెల్లాల నరసింహయ్య శర్మ ధర్మపతి వెల్లాల నిర్మలాదేవి ల ఆధ్వర్యంలో చండీకయాగం నిర్వహించారు. యాగంనకు గుడిపాడు గ్రామస్తులతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు వెల్లాల నరసింహయ్య శర్మ తెలిపారు.

# అంగన్వాడీలపై ఎస్మ ప్రయోగించడం నిరంకుశత్వానికి నిదర్శనం

## ఎస్టియు రాష్ట్ర కౌన్సిలర్ రమణారెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** గత ముప్పై రోజులుగా అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం ప్రజాస్వామ్య పద్ధతిలో చేపట్టిన సమ్మెపై ప్రభుత్వం ఎస్మాను ప్రయోగించడం నిరంకుశత్వానికి నిదర్శనమని ఎస్టీయు రాష్ట్ర కౌన్సిలర్లు పి.రమణారెడ్డి, యు.సుబ్రమణ్యంలు డిమా ండ్ చేశారు.బుధవారం పోరుమామిళ్లలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు ఎస్టీయు సంఘీభావం ప్రకటించిన సంధర్భంగా రమణారెడ్డి, సుబ్రమణ్యంలు మాట్లాడుతూ, ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధులుగా ఉండి,విశేషమైన సేవలందిస్తున్న అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్ల యొక్క డిమాండ్లపై సానుకూలంగా స్పందించి, పరిష్కరించాల్సింది పోయి పంతానికి వెళ్లి,సమ్మెను విచ్ఛిన్నం చేయాలనే కుట్రపూరిత విధానాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలన్నారు. నిరంకుశ విధానంలో సచివాలయ ఉద్యోగులను అంగన్వాడీ కేంద్రాలపైకి ఉసిగొల్పి, దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టడం ప్రజాస్వామ్య విధానంలో మంచి పద్ధతి కాదన్నారు.అత్యవసర సేవల విభాగం పరిధిలోనికి రాని అంగన్వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం ఏంటో అర్థం కావడం లేదన్నారు.రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి,కోకన్వీనర్ ఆర్.రమణయ్యలు మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కనీస వేతన ఇరవైఆరువేలు ఇవ్వాలనీ, పదవీవిరమణ తరువాత గ్రాట్యుటీ పెన్షన్ చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించి,ఎస్మాను తొలగించి, అంగన్వాడీ సంఘాలతో చర్చలు జరిపి సానుకూల ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా నాయకులు బి.వెంకట రామయ్య, అబ్దుల్ హుసేన్,గురయ్య, ఆనంద్, పోరుమామిళ్ల,కలసపాడు,బి.కోడూరు మండలశాఖల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె.పుల్లయ్య,సి. వెంకట్ రెడ్డి,వి.మునెయ్య మరియు సిఐటియు నాయకులు భైరవప్రసాద్ , శ్రీనివాసులు, కొండయ్య,ఎస్ఎఫ్ఐ నాయకుడు వి.రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓబులాపురం గ్రామ సమీపంలోని వివేకానంద సేవాశ్రమంలో గోశాల ప్రారంభోత్సవం



**కాశి నాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలంలోని ఓబుళాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమం నందు 12 వ తేదీ స్వామి వివేకానందుడి 162 వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు దాతల సాయంతో నిర్మించిన వివేకానంద గోశాలను ప్రారంభించడానికి అచలానంద ఆశ్రమం పీఠాధిపతి విరజానంద స్వామీజీ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అనాధలకు అభాగ్యులకునిరాశ్రయులందరికీసేవచేస్తూసేవామార్గాన్ని ఎంచుకున్నటువంటి ఈ ఆశ్రమనికి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ సేవా కార్యక్రమ్మానకి కచ్చితంగావిచ్చేయాలనితెలి పారు.అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు మండలంలోని వరికుంట్ల యస్.టి. కాలనీ నందు జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. కాలనీవాసులకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

# ఆఫ్కాస్‌ను రద్దుచేసి సమాన పనికి సమానమైన ఇవ్వాలని : సిఐటియు డిమాండ్

**జమ్మలమడుగు మేజర్ న్యూస్** : 16వ రోజు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలో భిక్షాటన చేశారు. బుధవారంఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగన్న,శేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలో పారిశుద్ధ కార్మికులందరు బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏసుదాసు , దాసరి.విజయ్ మాట్లాడుతూమున్సిపల్ కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 16వ రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోకుండా నిమ్మకు నీరత్తినట్లు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మంత్రుల కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా మున్సిపల్ కార్మికుల సమ్మెపై ప్రత్యక్ష జోక్యం చేసుకోవాలని,లేనియెడల ఆందోళనలు ఉధృతం అవుతాయని,కార్మిక సమ్మెను సకాలంలో పరిష్కరిం చక పోగాప్రభుత్వంరెచ్చగొట్టేచర్యలకు పాల్పడటం శోచనీయమని, అరె స్టులు, బెదిరింపులు, నిర్బంధాలతో కార్మి కుల సమ్మె పోరాటంఆగదని,ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన మాట తప్పారని, సమ్మె వలన ప్రజలకు కలిగే అసౌకర్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఒకవైపు కరోనా విస్తరిస్తోందని, ప్రజారోగ్యం క్షీణిస్తోందని, పట్టణాలు మురికి కంపు కొడుతూ డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నా ప్రభుత్వానికి చలనం లేదని,కార్మికులపై నెపం నెట్టి తప్పుకోవాలని ముఖ్యమంత్రి చూస్తున్నా రని,కార్మికుల సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహిం చాలని, సమ్మెను సకాలంలో పరిష్కరించి ప్రజా రోగ్యాన్ని కాపాడాలని, ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఆందోళన విస్తృతం అవుతుందని,వామపక్షాలు, రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు రంగంలో దిగుతాయని, ప్రజా మద్దతును కూడగడతాయని దానిఫలితం ప్రభుత్వం అనుభవిం చవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్ర ˊమంలో జమ్మలమడుగు పట్టణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శివన్నచెన్నయ్య,నటరాజ్,మైకేల్,గంగాధర్, పుల్లయ్య, గ్రెస్సమ్మ,జయలక్ష్మి,ప్రభావతితిరుపాలమ్మ ,సుశీలమ్మ, పుల్లమ్మ, సుగుణమ్మ, ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ బాధ్యుడు ఏ.వినయ్ కుమార్ మరియు పారిశుధ్య కార్మికులు తదితరులు ఈ నిరసనల్లో పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులు భిక్షాటన చేస్తున్న దృశ్యం

# కిడ్నీ పేషెంట్‌కు మానవత సహకారం

**పులివెందుల మేజర్ న్యూస్** : మానవత స్వచ్ఛంద సంస్థ పులివెందుల వారు, ప్రమాదం జరిగి, కిడ్నీలు రెండు పాడై చాలా రోజులనుండి హాస్పిటల్ ఉన్న యన్. నారాయణరెడ్డికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం ను ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ డేవిడ్ చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మానవత చైర్మన్ డి. వి కొండారెడ్డి, ప్రెసిడెంట్ సుబ్బ రాయుడు, సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి హరి చంద్రా రెడ్డి పాల్గొన్నారు.



## మండల స్థాయి ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ప్రారంభించిన మండల కన్వీనర్, జెడ్పీటీసీ,ఎంపీపీ





వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం ఉదయం ఆడుదాం ఆంధ్ర ఆటల పాటల ను వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ మేము గంగాదేవి చల్లా వెంకట నారాయణ ప్రారంబించారు.ఈ ఆటల పోటీలను వేముల ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ అర్జున రావ్ అధ్వర్యంలో జరి గాయి. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా వేముల మండల కన్వీనర్ నాగెళ్ల సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ హాజరు అయ్యారు.వారు ముందు గ ఆటల పోటీలను టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత 10 రోజుల నుంచి సచివాలయం పరిధిలో అయా గ్రామాల్లో విజేతలు నిలిసిన మండల స్థాయి లో ఆడుతున్నారు అని మండల స్థాయి లో గెలిచిన వారు నియోజక వర్గస్థాయిలో ఆడుతారు అని వారు అన్నారు.గ్రామీణ క్రీడాకారు లను ప్రోత్సహిం చడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడు దాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ,గ్రామీణ ప్రాంత క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీసి వారిని జాతీయ, అంత ర్జాతీయ పోటీలలో పాల్గొనేలా చేయాలన్న ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడు దాం ఆంధ్రా క్రీడా పోటీ లను ప్రవేశపెట్టారన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని ఆలోచనలను సీఎం వైఎస్ జగన్ ఆచరణలో పెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్వహి స్తున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని క్రీడా కారులు వినియోగించు కోవలని సూచించారు. అనంతరం వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రికెట్ పోటీలను, టాస్‌వేసిప్రారంభించారు.కాసేపుక్రికెట్ ఆడారు, అంతక ముందు వారు క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు.మేదిపెంట్ల టీమ్ పై చగలేరు టీమ్ అలాగే పెద్దజుటురు టీమ్ పై వేముల,వేల్పుల పై నల్ల చెరువు పల్లి టీమ్,మబ్బు చింతల టీమ్ పై గొల్లలగూడూరుటీమ్‌లు విజ యం సాధించాయి.ఈ కార్యక్రమంలో,పెండ్లురు సర్పంచ్ నాగెళ్ల మహేశ్వర్ రెడ్డి,వేముల సర్పంచ్ సాకే రామంజనమ్మ, నాగప్ప, కో ఆప్షన్ మండి మా పీరా, జే సి యస్ కన్వీనర్ వ్రరవీంద్రారెడ్డి,శ్రీకాంత్,వేమనారా యణరెడ్డి, సిబ్బందిసులోచన్,శశి, కల్యాణి, ఇమం బాషా,నిత్య, శశికళ,ఉమాపతి,నారాయణస్వామి, మల్లి కర్జున, జయ ప్రకాష్, ఛాపెల్, మహే ంద్ర, సాయి ద్వితేష్, నారాయణస్వామి,ప్రసాద్,వెంకటేష్, అశ్విని, కల్యాణిగ్రామీణ ప్రాంత క్రీడాకారులు పాల్గొన్నారు.

## అవినీతి నిరూపిస్తాం..రాజీనామాకు సిద్ధమా

– టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు అభివృద్ధి పనుల్లో అవినీతికి పాల్పడ్డావని నిరుపిస్తే రాజీనామాకు సిద్ధమా అని స్థానిక జడ్పీటీసీ రవి కుమార్ రెడ్డికి, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. బుధ వారం ఆ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ నాయకుడు పులివెందుల టిడిపి ఇంఛార్జి బిటెక్ రవిని విమ ర్శించే హక్కు జడ్పీటీసీకి లేదన్నారు. ప్రతిసారీ తన జడ్పీటీసీ పదవికి రాజీ నామా చేస్తానంటూ.. స్థానిక జడ్పీటీసీ చెప్పడం విడ్డూరమని, ఆ పదవి ఏమైనా ప్రజాక్షేతంలో గెలిచిందా? ప్రజాస్వామ్య బద్దంగా గెలిచింది కాదని ఆయన ఆరోపించారు. తను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, పత్రికా ముఖంగా తెలిపిన జడ్పీటీసీ, ప్రజల సమక్షంలో చర్చకు సిద్ధమా! అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, ఎన్ఎస్ దర్బార్, డివి సుబ్బారెడ్డి, రామాంజనేయరెడ్డి, తెలంగాణ వలి, అల్లాబకష్, మహమ్మద్, ఇలియాస్, జబివుల్లా, మడక శ్రీను, డక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికుల నిర్మూలనకు ఆపరేషన్ స్వేచ్ఛ..

**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లిలో బాల కార్మికుల నిర్మూలనకు ఆపరేషన్ స్వేచ్ఛ -2024 కార్యక్రమం ద్వారా బుధవారం అవగాహన కార్యక్రమం జరిగింది. బాల కార్మికుల పునరావాసం, ఆపరేషన్ స్వేచ్ఛ -2024 కార్యక్రమంలోభాగంగా మదనపల్లిలోని న్యాయవాదులు, , పారా లీగల్ వాలంటీర్లు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14 ఏళ్ళ లోపు బాల కార్మికుల చేత బట్టల దుకాణాలు, హొటల్లు, వెల్డింగ్ ఇతర షాపుల్లో పనులు చేయించడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. అలాంటి పనులు చేపట్టేయాజమాన్యాలపైకఠినమైనచర్యలుతీసుకోవాల్సివస్తుందని హెచ్చరించారు.తెలిసి తెలియక అలాంటి పనులు చేయిస్తే మానుకోవాలని సూచించారు.




## రాజంపేట ప్రజలకు ఎంపీ మిథున్ రెడ్డి చేసింది శూన్యం..

– అభివృద్ధిపై చర్చకు ఎంపీ సిద్ధమా..?

– బిజెపి రాష్ట్ర సెక్రటరీ నాబోతు రమేష్ నాయుడు...




**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ కు రెండు సార్లు ఎంపీగా పనిచేసిన పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రజలకు చేసింది సూన్యం.. చర్చకు సిద్ధమా..? అని బిజెపి రాష్ట్ర సెక్రటరీ నాబోతు రమేష్ నాయుడు సవాల్ విసిరారు. మదనపల్లి బిజెపి కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని చూసి కాదు మమ్మల్ని చూసి ఓట్లు వేయాలని నేతలు ఓటర్లను బ్రతిమాలాడే పరిస్థితి నెలకుందన్నారు. కేంద్రం పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం తగ్గించలేదన్నారు. వచ్చిన ఆదాయంతో అభివృద్ధి కూడా చేయడం లేదన్నారు. ప్రజలుజగన్‌పాలనలోవిసిగిపోయారనిచెప్పారు.మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి వారినియోజకవర్గాల్లో అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కేవలంఅధికారంలోవారివ్యాపారలావాదేవీలనుఅభివృద్ధిచేసుకున్నారని తప్పు పట్టారు. కులాలుగా విడదీసి ఓట్లు దండుకుని రాజకీయం చేస్తు కొనసాగుతూ ఉన్నారని ఎద్దేవా చేశారు. భగవాన్, కృష్ణ మూర్తి, జెకే వర్మ తదితరులు ఉన్నారు

## ఆవు దాడిలో రైతుకు తీవ్ర గాయాలు..



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆవు దాడి చేయడంతో ఓ రైతు మర్మాంగాలు దెబ్బతిని తీవ్రంగా గాయపడి అస్వస్థతకు గురైన ఘటన బుధవారం ఉదయం నిమ్మనపల్లి మండలంలో జరిగి ంది. సంబంధించి బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మండలంలోని దివిటి వారిపల్లిలో ఉంటున్న రైతు శ్రీరా ములు(63) బుధవారం ఉదయం తన పాడి ఆవును పొలం వద్దకు తీసుకు పోతుండగా ఆవు ఒక్కసారిగా రైతుపై దాడి చేసింది. దాడిలో ఆవు కొమ్ములు మర్మాంగం వద్ద గుచ్చుకోవడంతో రైతు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కుటుంబీకుల సాయంతో 108 సిబ్బంది సూరి, వాణి బాధితుణ్ని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. పెద్దమ్మచికిత్సఅనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబీకులు తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.

## అంబరాన్నింటిన ముందస్తు సంక్రాంతి వేడుకలు

– ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

– బహుమతులు అందజేసిన డాక్టర్ వి సలీం భాష..



**కడప మేజర్ న్యూస్ :** స్థానిక కోటిరెడ్డి మహిళా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థినిలు వేసిన ముగ్గుల పోటీలు అలరించాయి బుధవారం ఈ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు హరిదాసు గంగిరెద్దు భోగి మంటలు చెరుకు గడల చిత్రాలతో అందమైన ముగ్గులను రంగులతో అలంకరించారు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా విద్యార్థినిలు కళాశాల అధ్యాపకులు ఈ సంబరాల్లో పాలుపంచుకున్నారు ఈ సంబరాల్లో భాగంగా కళాశాల ఆవరణంలో భోగి మంటలు వేశారు ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినిలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి సలీం బాషా బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయలక్ష్మి దేవి డాక్టర్ శచీ దేవి కృష్ణవేణి నాగరత్నమ్మ నాగ మునిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి శ్రీరాముల రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మరమ్మతులు సందర్భంగా విద్యుత్ నిలిపి వేత

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట పరిసర ప్రాంతాలలో జనవరి 11.2024వ గురువారం సందర్భంగా 33/11 కు సమీపం లో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమంలో మరమత్తులు చేయు చున్నారు. కావున, శెట్టిగుంట, జంగిటి వారి పల్లె సబ్ స్టేషన్ పరిధి లో గల ప్రాంతాలు , పరిసర గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు కరెంట్ సప్లై నిలిపివేస్తున్నట్లు, అధికారులు తెలిపారు. శెట్టిగుంట, జంగిటవారిపల్లి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు.సబ్ స్టేషన్ లోని అందరూ కూడా సహకరించవలసినదిగా కోరుతున్నారు.

## స్మశానానికి దారీ లేకుండా ఆక్రమణ దారుణం

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబుల వారిపల్లె మండలం లింగురెడ్డిపల్లి గ్రామస్తులు స్మశానానికి దారి చూపించా లంటూ, ఓబులవారి పల్లి ఎంపీడీవో విజయారావుకు లింగిరెడ్డి పల్లికిచెందినగ్రామస్తులందరూ బుధవారం వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్మశానానికి పోయే దారిని లింగిరెడ్డిపల్లికి చెందిన కొందరు ఆక్రమించి, అక్రమంగా ముఖ ద్వారాన్ని నిర్మించితాళాలువేశారనివాపోతున్నారు.ఈపంచాయతీలోవందల ఎకరాల భూములను ఆక్రమించి ఆ భూముల పక్కనే ఉన్న స్మశానానికి వెళ్లేందుకు దారికూడాలేకుండాచేసిమొత్తం భూమిని ఆక్రమించారని ఆరోపిస్తున్నారు.

